మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్,



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509



సంపుటి 10 | సంచిక 137 | కర్నూలు | శుక్రవారం జూన్ 13, 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ఘోర విమాన ప్రమాదం

- గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం 290 మంది దుర్మరణం
- మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ
- టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కూలిన ఎయిరిండియా విమానం..
- అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలో ఘటన
- లండన్‌కు వెళ్తున్న క్రమంలో ఘోర ప్రమాదం
- పైలట్లు సహా విమానంలోని 240 మంది దుర్మరణం
- మృత్యుంజయులుగా బయటపడింది ఇద్దరే
- జనావాసాలపైకి దూసుకుపోయిన విమానం
- మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడ్డ బోయింగ్-787
- హాస్టల్‌లోని 50 మంది మెడికల్ విద్యార్థుల మృతి!
- గుర్తుపట్టలేని విధంగా కాలిపోయిన మృతదేహాలు
- మృతుల గుర్తింపునకు కొనసాగుతున్న డీఎన్ఏ సేకరణ
- అహ్మదాబాద్‌కు రామ్మోహన్‌నాయుడు, అమిత్‌షా





గాంధీనగర్, జూన్ 12(శ్రీచక్ర) గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘాని ప్రాంతంలో ఎయిర్ ఇండియా విమానం కూలింది. విమానంలో చాలామంది ప్రయాణికులు ఉన్నారని పేర్కొంటున్నారు. ప్రమాదం తరువాత ఆకాశంలో దట్టమైన పొగ వ్యాపించింది. టేకాఫ్ కాగానే విమానం కుప్పకూలింది. సంఘటనా స్థలానికి చేరుకున్న సహాయక బృందాలు.. మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు. అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలో ఈ ఘటన జరిగింది. జనావాసాలపై విమానం కూలినట్లు చెబుతున్నారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఆర్పుతున్నారు. అహ్మదాబాద్‌లో టేకాఫ్ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. విమానం వెనుక భాగం చెట్టును ఢీకొట్టిందని సమాచారం. విమానం అహ్మదాబాద్ నుండి లండన్‌కు వెళుతుండగా. విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారని చెబుతున్నారు. అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా ప్రయాణీకుల విమానం బోయింగ్ డ్రీమ్‌లైన్ 787 కుప్ప కూలిపోయింది. మధ్యాహ్నం 1:10 గంటలకు అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ తీసుకున్న వెంటనే కూలిపోయింది. టేకాఫ్ తీసుకున్న వెంటనే మేఘానీ ప్రాంతంలో ప్రమాదం జరిగిందిసివిల్ హాస్పిటల్ వరకు గ్రీన్ కారిడార్ ఏర్పాటు చేశారు అధికారులు. మున్సిపల్ కమిషనర్, పోలీస్ కమిషనర్ సహా ఇతర ఉన్నతాధికారులు సంఘటన స్థలంలో ఉన్నారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం ఐఎ 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తి చేశారు. వెంటనే అహ్మదాబాద్ బయలుదేరి వెళ్లారు అమిత్ షా. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం 171 కూలిపోయిందని ఎయిర్ ఇండియా ధృవీకరించింది. ఈ వినాశకరమైన సంఘటనలో ప్రభావితమైన వారందరి కుటుంబాలతో సంప్రదింపులు జరుగుతున్నట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. ఈ సమయంలో ప్రాథమిక దృష్టి బాధిత వారందరినీ, వారి కుటుంబాలను ఆదుకోవడం. అత్యవసర ప్రతిస్పందన బృందాలకు సహాయం చేయడానికి, బాధిత వారికి అవసరమైన అన్ని సహాయం, సంరక్షణను అందించడానికి, శక్తి మేరకు ప్రతిదీ చేస్తున్నామని ఎయిర్ ఇండియా తెలిపింద. అత్యవసర కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చి, సమాచారం కోరుకునే కుటుంబాల కోసం సహాయక బృందాలను ఏర్పాటు చేశామని ఎయిర్ ఇండియా తెలిపింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ ప్రతినిధి కీలక ప్రకటన చేశారు. అహ్మదాబాద్ నుండి లండన్ గాట్విక్ వెళ్లే విమానం ఐఎ 171 టేకాఫ్ అయిన కొద్దిసేపటికే విమానాశ్రయం వెలుపల కూలిపోయింది. దీంతో అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం మూసివేశారు. తదుపరి నోటీసు వచ్చే వరకు అన్ని విమాన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయానికి ప్రయాణించే ముందు తాజా అప్‌డేట్స్ కోసం ప్రయాణీకులు తమ తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడుతో మాట్లాడి ప్రమాదం గురించి ఆరా తీశారు. "రక్షణ, సహాయ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు అహ్మదాబాద్ వెళ్తున్నారని ప్రధానమంత్రికి సమాచారం అందింది. అవసరమైన అన్ని సహాయాలను వెంటనే అందించాలని, పరిస్థితి గురించి క్రమం తప్పకుండా సమాచారం అందించాలని ప్రధానమంత్రి మంత్రిని ఆదేశించారు" అని విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. అహ్మదాబాద్‌లోని ఎయిర్ ఇండియా విమానం కూలిపోయిన ప్రదేశంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన ప్రయాణికులను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లడానికి గ్రీన్ కారిడార్‌ను రూపొందిస్తున్నారు. గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్నారు. ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడంతో అహ్మదాబాద్ విమానాశ్రయ రన్‌వే మూసి వేశారు. దీంతో ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ వెళ్లాల్సిన 4 ఇండిగో, 5 ఎయిర్ ఇండియా విమానాలు రద్దు అయ్యాయి. విమాన ప్రమాదంపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుదిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదం గురించి తెలిసి షాక్‌కు గురయ్యానని కేంద్ర మంత్రి తెలిపారు. వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాని సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కుప్పకూలిన ఎయిర్ ఇండియా విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరిలో ఇద్దరు పైలట్లు, 10 మంది క్యాబిన్ సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విమానానికి కెప్టెన్ సుమిత్ సభర్వాల్ నాయకత్వం వహించారు. ఫస్ట్ ఆఫీసర్ క్లైవ్ కుందర్ కూడా ఉన్నారని ఆఉఅం తెలిపింది. విమాన కెప్టెన్ సుమిత్ సభర్వాల్ 8200 గంటల ఒఅ అనుభవం ఉంది. కో-పైలట్‌కు 1100 గంటల విమానయాన అనుభవం ఉంది. ఎఅ ప్రకారం, విమానం అహ్మదాబాద్ నుండి 1339 ఎూ (0809 జుఅ)కి రన్‌వే 23 నుండి బయలుదేరింది. రన్‌వే 23 నుండి టేకాఫ్ అయిన వెంటనే, విమానం విమానాశ్రయ వెలుపల నేలపై కూలిపోయింది. ప్రమాద స్థలం నుండి భారీ నల్లటి పొగ వెలువడటం కనిపించింది" అని ఆఉఅం తెలిపింది. ప్రమాదంపై ఎయిర్ ఇండియా ప్రకటన వెలువడింది.

# విమాన ప్రమాదంపై చంద్రబాబు షాక్

## మృతుల కుటుంబాలకు బాబు, లోకేశ్ సంతాపం



అమరావతి,జూన్12 : అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంపై సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమానం ప్రమాదంతో షాక్‌కు గురైనట్లు సీఎం తెలిపారు. చనిపోయిన ప్రయాణికుల కుటు-ంబాలకు, సిబ్బంది కుటు-ంబాలకు, స్థానిక ప్రజల్లో చనిపోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. విమాన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. అహ్మదాబాద్ నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఎయిర్ ఇండియా లండన్‌కు చెందిన బోయింగ్ డ్రీమ్ లైనర్ విషాదకరమైన ప్రమాదంతో దిగ్భ్రాం÷-రతికి గురైనట్లు- తెలిపారు. ఈ ఘటనపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 242 మందితో ప్రయాణిస్తున్న విమానం మేఘని నగర్ సమీపంలో బయలుదేరిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందని తెలిపారు. ఈ ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటు-ంబాలకు తన హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేశారు. ఈ వినాశకరమైన సంఘటనలో మరణించిన వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థిస్తున్నట్లు- తెలిపారు. త్వరితగతిన రక్షణ, ఉపశమనం, కారణంపై సమగ్ర దర్యాప్తును చేపట్టాలని కోరారు.

# అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

- టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం
- విమానంలో ఉన్న 242 మంది దుర్మరణం
- మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ
- ఘటనపై ఆరా తీసిన హోంమంత్రి అమిత్ షా



గాంధీనగర్,జూన్12(ఆర్ఎన్ఎ): మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు.

# చంద్రాబుతో టాలీవుడ్ ప్రముఖుల భేటీ

## 15న కలిసేందుకు అపాయింట్‌మెంట్



అమరావతి,జూన్12 టాలీవుడ్‌లో ఆసక్తిపరిణామాలు చోటు చేసుకోబోతున్నాయి. ఆంధ్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొచ్చింది. ఈ కాలంలో టాలీవుడ్ ప్రముఖులు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవకపోవడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యవహారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. తన అసహనాన్ని బహిర్గతం చేశారు. పవన్ చేసిన వ్యాఖ్యలపై టాలీవుడ్ ప్రముఖులు స్పందించారు. ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు వంటి వారు పవన్ సూచనలను సానుకూలంగా తీసుకున్నారు. దిల్ రాజు అయితే, 'పవన్ గారు నాకు అన్నలాంటివారు. ఆయన చెప్పినదాన్ని పరిశీలించకుండా ఉండలేం' అని పేర్కొన్నారు. దీంతో టాలీవుడ్ ప్రముఖులు కలిసి ఏపీ సీఎం చంద్రబాబును కలవాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 15వ తేదీన ఉండవల్లిలో చంద్రబాబును కలిసేందుకు అప్పాయింట్ మెంట్ కోరారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అప్పాయింట్ మెంట్ కోరినట్టు- సమాచారం. దాదాపు 30 మంది వరకు సినీ రంగ ప్రముఖులు ఏపీ సీఎంను కలవనున్నట్లు- తెలుస్తోంది. అల్లు అరవింద్, దిల్ రాజు పరిశ్రమ నుంచి పెద్దలుగా తమ సమస్యలను చంద్రబాబుకు వివరించనున్నారు. చంద్రబాబును కలిసే ప్రక్రియకు పవన్ కళ్యాణ్ సారథ్యం వహించనున్నట్లు- సమాచారం. ఈ భేటీలో ప్రధానంగా సినిమా నిర్మాణం, ప్రదర్శనకు సంబంధించిన విధానాలు, పన్నుల అంశాలు, బెనిఫిట్ షోలు, టికెట్ ధరల నియంత్రణ వంటి కీలక అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, పవన్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విడుదల సందర్భంగా సినీ రంగంపై నేరుగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ సమయంలో అల్లు అరవింద్, దిల్ రాజు వంటి నిర్మాతలు స్పందిస్తూ పవన్ కళ్యాణ్ సినిమాని ఆపే దమ్ము ఎవరికి ఉందని కామెంట్ చేశారు.

# సంపాదకీయం

## విమర్శలకు కేంద్రబిందువుగా ట్రంప్ పాలనా విధానాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనా విధానాలు మరోసారి విమర్శలకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, తనకు వ్యతిరేకమైన వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారన్న ఆరోపణలు ట్రంప్‌పై బలంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఆయన విభేదాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ట్రంప్ వ్యక్తిగత రాగద్వేషాలను పాలనా విధానంగా మలచుకుంటున్నారని, ఇది అమెరికా ప్రజాస్వామ్యానికి ముప్పు తెచ్చే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉండేవి. 2016 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత, మస్క్ ఆయన ఆర్థిక సలహా మండలిలో చేరారు. అయితే, పారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొలగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ మస్క్ ఆ పదవికి రాజీనామా చేశారు. 2022లో ట్రంప్ రాజకీయ జీవితం నుంచి తప్పుకోవాలని మస్క్ సూచించినప్పటికీ, 2024 ఎన్నికల్లో రిపబ్లికన్ల విజయం కోసం 25 కోట్ల డాలర్లు విరాళంగా ఇచ్చి ట్రంప్‌కు మద్దతు పలికారు. అయినప్పటికీ, వ్యాపార, రాజకీయ అవసరాలతో ప్రారంభమైన ఈ బంధం ఇప్పుడు విడిపోయే దశకు చేరింది. ట్రంప్, మస్క్ సంస్థలకు ఇచ్చిన ప్రభుత్వ రాయితీలు, కాంట్రాక్టులను రద్దు చేస్తానని బెదిరించడం ఈ విభేదాలను మరింత తీవ్రతరం చేసిందిమస్క్ నేతృత్వంలోని స్పేస్‌ఎక్స్, అమెరికా అంతరిక్ష పరిశోధనలో కీలక పాత్ర పోషిస్తోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వ్యోమగాములను, ఆహారం, పరికరాలను తరలించేందుకు స్పేస్‌ఎక్స్ యొక్క డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌పై నాసా ఎక్కువగా ఆధారపడుతోంది. గత ఎనిమిదేళ్లలో స్పేస్‌ఎక్స్‌కు 2,000 కోట్ల డాలర్లకు పైగా ప్రభుత్వ కాంట్రాక్టులు లభించాయి. ట్రంప్ ఈ కాంట్రాక్టులను రద్దు చేస్తే, అమెరికా అంతరిక్ష పరిశోధనలకు తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మస్క్ ఒకవైపు ఈ సేవలను ఉపసంహరించే హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, తర్వాత వెనక్కి తగ్గారు, దీనివల్ల ఈ వివాదం మరింత జటిలమైంది. ట్రంప్, మస్క్ మధ్య విభేదాలకు మరో కారణం హరిత ఇంధన విధానాలు. విద్యుత్ వాహనాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నిధులను కుదించేందుకు ట్రంప్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. టెస్లా ద్వారా విద్యుత్ వాహన రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మస్క్, ఈ విధానాలు తన వ్యాపార లక్ష్యాలకు విఘాతం కలిగిస్తాయని భావిస్తున్నారు. ఈ విషయంలో ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు ఆయన సన్నిహితులకు సైతం ఆమోదయోగ్యంగా లేవని స్పష్టమవుతోంది. ట్రంప్ ఏకపక్ష విధానాలు, వ్యక్తిగత రాగద్వేషాలను పాలనలో ప్రతిబింబించే తీరు అమెరికా ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతర్జాతీయ సంబంధాల్లో అనిశ్చితిని సష్టిస్తూ, దేశ ఆర్థిక, విజ్ఞాన రంగాలపై దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ట్రంప్ ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఉన్నాయని, ఇది అమెరికా రాజకీయ వ్యవస్థలో సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు కేవలం వ్యక్తిగత గొడవలుగా మాత్రమే కాక, అమెరికా పాలనా విధానాలు, అంతర్జాతీయ సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపే సమస్యగా మారాయి. అధికారాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించుకునే ధోరణి, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ వివాదం అమెరికా రాజకీయ, ఆర్థిక భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపనుందో చూడాల్సి ఉంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించినవారిలో ఎలాన్ మస్క్ ఒకరు. అందుకే రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయనను డోజ్ కు చీఫ్‌గా నియమించారు. కానీ ప్రభుత్వ ఖర్చులపై ఇరువురి మధ్య అభిప్రాయ భేదాల కారణంగా మస్క్ పదవి నుంచి ఇటీవలే వైదొలిగారు. తాను సూచనలు చేస్తుంటే.. మంత్రులు నిర్ణయాలు తీసుకుంటారని అసహనం వ్యక్తం చేశారు. ఇంతలోనే మస్క్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. జెఫ్రీ ఎపిస్టీన్ సెక్స్ కుంభకోణంలో ట్రంప్ పేరు ఉందని ఆరోపించిన మస్క్.. ఎలాంటి ఆధారాలు చూపలేదు. తరువాత ఆ ట్వీట్లను తొలగించారు. ఈ ఆరోపణలపై ట్రంప్ స్పందిస్తూ. "ఇది పాత విషయం. ఎపిస్టీన్ లాయర్ కూడా నాకు సంబంధం లేదని ప్రకటించారు' అని అన్నారు. కేవలం తనకు ఎపిస్టీన్‌తో పరిచయం మాత్రమే ఉందని, తాను అతడితో కలిసి ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదని ట్రంప్ కొట్టిపారేశారు.

# రికవరీ చేసిన 604 విలువ రూ.1 కోటి 30 లక్షలు మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత






**జిల్లా పోలీసు కార్యాలయంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం**

**ఒక్కరోజే 54 మొబైల్ ఫోన్లు రికవరి చేసిన కర్నూలు సబ్ డివిజన్ హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబుకు ప్రశంసాపత్రం**

**కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**

కర్నూలు, జూన్ 12 (శ్రీచక్ర): కర్నూలు సైబర్ ల్యాబ్ పోలీసులు రికవరీ చేసిన 604 మొబైల్ ఫోన్లను కర్నూలు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా గురువారం బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ని మినీ కాన్ఫరెన్స్ హాల్లో "మొబైల్ రికవరీ మేళా" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లు ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రెండవ విడతలో 604 విలువ రూ. 1 కోటి 30 లక్షలు మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు మొబైల్స్ పొగోట్టకోకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. పోలీసులు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. తెలియని వ్యక్తులకు బ్యాంకు ఖాతాల ఓటిపిలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరికి ఇవ్వకూడదని, సైబర్ నేరాల పడకుండా ఉండాలన్నారు. ఢిల్లీ, హైదరాబాద్, బెంగుళూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి రికవరీ చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్క పోలీసును, ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. మొబైల్ లో మనకు సంబంధించిన పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు ష్ట్రబిబిజూ://ఐబీతినినీనీశ్రీజూనీశ్రీతిఇవ.తిని/ఎనీఎతిశ్రీవబిష్ఠ్రవటబి వెళ్ళి పొగోట్టుకున్న మొబైల్ ఎ౬ఇ వివరాలు తెలియజేస్తే సెల్ ఫోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఎలాంటి రుసుము ఉండదు, ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగొట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదని అడిషనల్ అడ్మిన్ హుస్సేన్ పీరా తెలిపారు. సెల్ ఫోన్ పాగోట్టుకున్న బాధితులకు మొబైల్స్ రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీకి, అడిషనల్ ఎస్పీకి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎర్రి స్వామి – చిప్పగిరి. 2024 డిసెంబర్ లో నా మొబైల్ పోగొట్టుకున్నాను. యూట్యూబ్ లో చూసి కర్నూల్ పోలీసు వెబ్సైట్లో ఆన్లైన్ చేయడం జరిగింది. మొబైల్ దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. రవితేజ ? ఆస్పరి.2024 అక్టోబర్ లో మొబైల్ పోయింది, పాల వ్యాపారం, ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాను. నెల రోజులు కష్టపడితే వచ్చే రూ. 15 వేలతో మొబైల్ తీసుకున్నాను. నా భార్య గర్భవతిగా ఉండిందని చాలా ఏడ్చిందని ఇప్పుడు మొబైల్ దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ముఖేష్ ఆదోని లోని ఆదిత్య నర్సింగ్ హోమ్ హాస్పిటల్ కి వెళ్ళినప్పుడు నా మొబైల్ పోగొట్టుకున్నాను. మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని జిల్లా ఎస్పకి కృతజ్ఞతలు తెలిపారు. లింగరాజు ? కర్నూలు టౌన్.జనవరి 12వ తేదీ న గ్రౌండ్ లో ఉన్నప్పుడు మొబైల్ పోయింది. కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో బీఎడ్ చదువుతున్నాను. మొబైల్లో ఆన్లైన్ క్లాసెస్, ఎగ్జామ్స్ రాసేవాడిని. కర్నూల్ త్రీ టౌన్ లో వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేసి , మీ సేవలో అప్లై చేయడం జరిగింది. నా మొబైల్ దొరకడం నాకు చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. జనార్ధన్ – కర్నూల్ మ్యారేజ్ బ్యూరో నడుపుతున్నాను. 20 వేల ఫోన్ నెంబర్లు నా మొబైల్ లో ఉన్నాయి. ఈఎంఐలో నా కుమారుడు మొబైల్ కొనుగోలు చేసి ఇచ్చాడు. కర్నూల్ పోలీస్ వెబ్సైట్లో వివరాలు నమోదు చేయడంతో ఈ మొబైల్ దొరకడం ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. కర్నూలు సబ్ డివిజన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు ఒక్కరోజే 54 మొబైల్ ఫోన్లు రికవరి చేసినందుకు అడిషనల్ ఎస్పీ ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, కర్నూల్ ఇంచార్జి డిఎస్పి శ్రీనివాసాచారి, సిఐలు అబ్దుల్ గౌస్, నాగరాజరావు, రామయ్యనాయుడు, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పాల్గొన్నారు.

# చెట్నేహాళ్లి స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలి

**కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కు విశ్వ హిందు పరిషత్ వినతి పత్రం**






మంత్రాలయం, జూన్ 12,(శ్రీచక్ర) : కర్నూలు జిల్లా మంత్రాలయ, మండలం చెట్నేహళ్లి గ్రామంలో హిందూ స్మశాన వాటిక సమస్యను పరిష్కరించాలని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెట్నహళ్లి గ్రామం దాదాపు ఏళ్ల క్రితం వెలిసింది. అప్పటినుండి గ్రామ స్మశాన వాటికగా గ్రామ సర్వే నెంబర్లు నెంబర్లు 113 లో 3.83 ఎకరాలు, అలాగే 114 లో 1.02 ఎకరాలు భూమిని మా గ్రామ అవసర నిమిత్తం హిందూ స్మశానవాటికిగా వాడుకుంటున్నాం. ఈ భూమి రెవిన్యు రికార్డుల్లో ప్రభుత్వ భూమి, రస్తా మరియు సీలింగ్ భూమిగా ఉన్నది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఎటువంటి ఆటంకం లేకుండా గ్రామంలో కలిసిమెలిసి ఈ స్థలంలో శవ ఖనన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ మధ్యకాలంలో గత ప్రభుత్వం ఇదే స్థలంలో ఎస్సీ వారికి కొంత భూమి ఇళ్ల స్థలాలుగా/పట్టాలుగా ఇవ్వడం జరిగింది. ఇదిఅక్రమమని మేము అడ్డు చెప్పినా రాజకీయ ఒత్తిడితో ఎస్సీల వారికి ఇచ్చారు. ఇందులో కొందరు ఇళ్ళు నిర్మించారు. ప్రస్తుతం గ్రామంలో ఎస్సీలు ఈ స్థలంలో మా శవఅంతిమ కారక్రమాలు చేసుకోవడదని అడ్డుపడుతున్నారు. మేము వారితో గొడవ పడకుండా ఇబ్బందితో కార్యక్రమాలు చేసుకుంటున్నాము. ఈ కారణంగా గ్రామంలో ఘర్షణ పరిస్థితులు నెలకొన్నాయి. మండలు రెవిన్యు అధికారులు, పోలీస్ అధికారులు కల్పించుకొంటే గాని శవఅంతిమ కార్యక్రమాలు చేసుకోవడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ ముసుగులో క్రిస్టియన్లు చేస్తున్న కుట్రపూరిత దౌర్జన్యం ఇది ఈ విషయంలో గౌరవ ఆదోని సబ్ కలెక్టర్ ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. 400 ఏళ్ల నుండి హిందువులు ఉపయోగిస్తున్న శ్మశానం పై రాజీ పడమని చెప్పడం న్యాయంకాదని రాజీపడేది లేదని హిందువులు సబ్ కలెక్టర్ కు తెలపడం జరిగింది. శ్మశానంగా వాడుకుండున్న స్థలంలో ఇళ్ళ పట్టాలు ఇచ్చి రెవెన్యు అధికారులే ఈ సమస్య ఘర్షణకు కారణం అయ్యారు. కొందరికి అక్రమంగా పోసిషన్ పట్టాలు కూడా మంత్రాలయం తహసిల్దార్ ఇవ్వడం జరిగింది. తమరు కల్పించుకొని శ్మశాన స్థలంలో ఇచ్చిన ఇళ్ళ పట్టాలు పొసిషన్ పట్టాలు రద్దు చేయాలి. ఆదోని సబ్ కలెక్టర్, మంత్రాలయం తహశీల్దార్ కుట్ర పూరితంగా భారీ ముడుపులు తీసుకొని హిందూ స్మశాన వాటికను క్రిస్టియన్స్ ఎస్సీ లకు స్వాధీనం చేస్తున్నారు. 400 సంవత్సరాల నుండి ఉన్న స్మశాన వాటికను యధావిధిగా కొనసాగించాలని జిల్లా రెవిన్యు అధికారిని కోరడమైనదన్నారు. దీనికి కారణమైన సబ్ కలెక్టర్,తాసిల్దార్ , రెవెన్యు అధికారుల పై చర్యలు తీసుకోవాలని ప్రస్తుత శ్మశానంలో శవ అంతిమ కార్యక్రమాలకు అడ్డుపడుతు హిందువులతో ఘర్షణ పడుతన్న క్రిస్టియన్లు/ ఎస్సీ లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అనంతరం టీసీ . మద్దిలేటి, విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు, టి .ప్రతాప్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర విశేషాలు సంపర్క ప్రముఖ, శివ సాయినాథ్, గుజరాతి సురేష్, సల్కాపురం బాబురావు,చెట్నేహళ్లి గ్రామ ప్రజలు కర్నూలు జిల్లా కలెక్టర్ అడ్మినిస్ట్రేషన్ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి...

**వైయస్ షర్మిల షర్మిలను కలిసిన వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా..**



వెల్దుర్తి జూన్ 12 (శ్రీ చక్ర) : క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషాతో అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధ ులతో మాట్లాడారు. ఈ సందర్భం గా వైయస్ షర్మిల మాట్లాడుతూ .. కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయాలని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించేందుకు ప్రతి ఒక్క రు కృషి చేయాలని హితువు పలికారు. వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఫ్లవర్ బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## హనుమంత వాహనంపై శ్రీరామావతారం అలంకరణలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు

తిరుపతి,అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు హనుమంత వాహనంపై శ్రీ రామావతారం అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 08.00 గంటలకు హనుమంత వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3.00 – 4.00 గం.ల మధ్య పుణ్యహం, వసంతోత్సవం నిర్వహించారు. రాత్రి 7.00 గం.లకు గజ వాహనంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించనున్నారు.

# టిడిపి నేత నల్లప రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.., గూడూరులో జరిగే కూటమి ప్రభుత్వ విజయోత్సవ ర్యాలీకి తరలివెళ్ళిన టిడిపి,బిజెపి,జనసేన పార్టీ శ్రేణులు..,

**20 కార్లు, ఆటో లు, బైక్ లతో ర్యాలీ గా బయలుదేరిన వినోద్ కుమార్ రెడ్డి...,**
**నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి టీడీపీ లోకి రాక తో భారీసంఖ్యలో పాల్గొన్న ప్రజలు..,**
**కోట పట్టణం లో గాంధి విగ్రహం కు పూల మాల వేసి నివాళిలు అర్పించిన వినోద్ కుమార్ రెడ్డి...,**






కోట జూన్ 12 (శ్రీ చక్ర) : ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జూన్ 12న రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీలను నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. అందులో భాగంగా గురువారం గూడూరు పట్టణం లోగూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ చేపట్టడం తో కోట పట్టణం నుండి టిడిపి నేత నల్లప రెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయుకులు,కార్యకర్తలు, అభిమానులు తో 20 కార్లు,ఆటో లు,బైక్ ర్యాలీ చేపట్టారు. వినోద్ కుమార్ రెడ్డి స్వగృహం నుండి ర్యాలీ గా బయలుదేరి కోట లోని గాంధీ విగ్రహం కు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో లో ఆయన మాట్లాడుతూటీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ ర్యాలీగూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల నుండి వాడ వాడలానుండి స్వచ్ఛందంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. సియం చంద్రబాబు నాయుడు సియం గా బాధ్యత చేపట్టి సంవత్సరం అయ్యింది. ఈ ఏడాది పాలనలో ఎటువంటి వివాదాలు,గొడవలు లేకుండ సజావు గా పాలన సాగిందనీ తెలిపారు. రాజధాని నిర్మాణం చంద్రబాబుకె సాధ్యం అన్నారు. సూపర్ సిక్స్ లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చె సత్తా చంద్రబాబు కు ఉంది అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని తెలిపారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా పింఛన్ 1000 రూపాయలు పెంచి 4 వేలు ఇస్తున్నారు. ఉచిత ఇసుక, మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నాం. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తల్లికి వందనం పథకం కింద స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15 వేలు ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే అందరికీ ఇస్తాం. జగన్‌లా తమ నాయకుడు మాట తప్పే మనిషి కాదు. అమ్మఒడి పేరుతో స్కూల్‌కు వెళ్లే విద్యార్థులందరికీ సాయమందిస్తామని చెప్పి తల్లులను జగన్ మోసం చేశాడని విమర్శించారు. కేవలం ఇంటిలో ఒకరికి మాత్ర మే అమ్మఒడి పథకం వర్తింపజేశారని గుర్తుచేశారు. గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మంచి వ్యక్తి ఆయన న్యాయకత్వం లో పనిచేయడం గర్వం గా ఉంది. ఎవరికీ ఏ కష్టం వచ్చిన ఆయన అందుబాటులో ఉంటారు. అందరిని కలుపుకొనే గొప్ప నాయకుడు ఆయన అని చెప్పారు. అనంతరం కార్ల ర్యాలీ తోగూడూరు బయలుదేరారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి

## టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది నాగముని




కర్నూల్ లీగల్, జూన్ 12 (శ్రీ చక్ర): కూటమి ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది నాగముని అన్నారు. కూటమి ప్రభుత్వం నేటితో ఒక సంవత్సరంపూర్తి చేసుకున్నసందర్భంగా గురువారం జిల్లా కోర్టు ఆవరణలోని కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం కార్యాలయంలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది నాగముని మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్, తల్లికి వందనం, మహిళల ఉచిత బస్సు వంటి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. త్వరలో కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు,న్యాయవాదుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. బిజెపి కర్నూలు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్డియే ప్రభుత్వ పరిపాలనలోదేశంఅన్ని రంగాలలో అభివృద్ధి చెందింద న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది మోహన్ బాబు, న్యాయ వాదులు కాశీ విశ్వనాథ్, విక్రమ్ సింగ్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల మాటలు నమ్మొద్దు

## నగరపాలక ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వర్ రెడ్డి



కర్నూలు, జూన్ 12 (శ్రీచక్ర): నగరంలో అపరిచిత వ్యక్తులు వాణిజ్య షాపుల వద్దకు వచ్చి, ఏవేవో పత్రాలు తీసుకోవాలంటూ నగదు అడిగి ఇచ్చే ఎటువంటి పత్రాలను వ్యాపారస్తులు తీసుకోరాదని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత కొన్ని రోజులుగా నగరంలో కొంతమంది అపరిచిత వ్యక్తులు వ్యాపార షాపులకు ఫలానా పత్రం తప్పనిసరి అని, నగదు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల్లో సంప్రదించాలని, తొందరపడి ఎవరికీ నగదు ఇచ్చి మోసపోవద్దని ప్రజా ఆరోగ్య అధికారి కోరారు.

# కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో.. నియోజకవర్గ అభివృద్ధికి రూ. 63. 92కోట్లు

## -టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘువేంద్ర రెడ్డి




మంత్రాలయం, జూన్ 12,(శ్రీచక్ర) :తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలో మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధికిరూ. 63కోట్ల, 92లక్షల, 85 వేల ను ఖర్చు చేయడం జరిగిందని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావడంతో నియోజకవర్గంలోని కూటమి ప్రభుత్వం నాయకులు మంత్రాలయం నియోజకవర్గం బీజేపీ ఇన్ చార్జ్ విష్ణు వర్ధన్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ,తల్లికి వందనం హామీ సందర్భంగా 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లిదండ్రులు లబ్ధి పొందుతున్నారు.ఈ గణాంకాలు గత ప్రభుత్వంతో పోల్చుకుంటే 24.65 లక్షల మంది తల్లిదండ్రులు ఎక్కువగా లబ్ధి చేకూరినట్టుగా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంది.కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో రాష్ట్రం లోని అభివృద్ధి పనులు మొట్టమొదటి హామీ అయిన.. మెగా డీఎస్సీ 16,347 హామీ అమలు. సామాజిక పింఛన్ల పెంపు తో (అవ్వ తాతల కళ్ళల్లో, దివ్యాంగులు కలలో ఆనందం. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల హామీ అమలు. పేదల ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లో(204) హామీ అమలు. నేటి నుంచి తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమం దికి వర్తింపు. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణ ప్రారంభం.ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కోసిగి ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, చావిడి వెంకటేష్, మాలపల్లి చంద్ర, లక్ష్మయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిషేధ, నియంత్రణ చట్టంగానే ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలు శిక్ష

## ఘనంగా ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం






కర్నూల్ లీగల్, జూన్ 12 (శ్రీ చక్ర): ఎవరైనా బాల కార్మిక వ్యవస్థ నిషేధ మరియు నియంత్రణ చట్టం-2016 ని ఉల్లంఘిస్తే 6నెలల నుండి రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ లో బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ పనిచేయించుకోవడం లేదా పనిలోకి అనుమతించడం పూర్తిగా నిషేధించడమైందని అన్నారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ బాల బాలికలతో షాపులలో, ఫ్యాక్టరీలో పనిచేయించుకోవడం నేరమని తెలిపారు. ఎవరికైనా బాల కార్మికులు కనిపిస్తే 1098కి లేదా లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 గాని కాల్ చేయాలని ప్రజలను కోరారు. అనంతరం న్యాయమూర్తులు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం పోస్టర్లను ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో కర్నూల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, అసిస్టెంట్ కమిషనర్ అఫ్ లేబర్ ఆఫీసర్ సాంబశివరావు, కర్నూలు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, బాల సంరక్షణ ఎన్జీవోస్ మౌనిక, జహంగీర్, న్యాయవాది చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్లు పంపిణీ..



వెల్దుర్తి జూన్ 12 (శ్రీ చక్ర) : పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల డొక్కా సీతమ్మ సన్న బియ్యం మధ్యాహ్నం భోజనం పథకాన్ని సందర్శించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్కూల్ కిట్లును విద్యార్థులకు అందించడం జరిగింది అలాగే .ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కు ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అయినారు.మాభూనిషా దేవిక .భాను . స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయినందుకు అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలోటిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఎల్లి జ్ఞానేశ్వర్ గౌడ్ స్కూల్ హెచ్ఎం చంద్రవాతి విద్యా కమిటీ చైర్మన్ దాది పోగురాజేష్ జ్యోతిరావు పూలే ఎస్ఎంసి చైర్మన్ నాగ సురేంద్ర .సిద్ధినగట్టు వెంకటేశ్వర్లు.నాయకంటి హరి సౌల్ రాజు .చైతన్య .హమీద్ .దిను సుధాకర్ నాయుడు పాల్గొనడం జరిగింది

# ఈ నెల 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**ఈ నెల 14వ తేదీన రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరితో యోగా రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలి**
**ఈ నెల 17వ తేదీ న 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూన్ 12(శ్రీచక్ర ): 21వ తేదీన జిల్లా వ్యాప్తంగా అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం యోగాంధ్ర నిర్వహణపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్ లతో జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యోగాంధ్ర నిర్వహణ లో భాగంగా రిజిస్ట్రేషన్ చేయడంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించామన్నారు.. రిజిస్ట్రేషన్ చేసిన పౌరులను ట్రైనర్ లకు మ్యాపింగ్ చేయడంలో 91 శాతం పురోగతి సాధించామన్నారు.. ఆలూరు, ఆదోని మున్సిపాలిటీ, సి.బెళగల్ మ్యాపింగ్ చేయడంలో వెనుకబడి ఉన్నారని, యోగాంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యత ఇస్తున్నారని, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ ఆలూరు, సి.బెళగల్ ఎంపిడిఓ లను, ఆదోని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు..సంబంధిత మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ అంశంపై సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..పౌరులకు శిక్షణ కార్యక్రమాలు ఇచ్చిన వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయడంలో కూడా ఆలూరు ఎంపిడిఓ, ఆదోని మున్సిపల్ కమిషనర్ వెనుకబడి ఉన్నారని, వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వేదికల గుర్తింపు, ట్రైనింగ్, ర్యాలీలు నిర్వహించడం తదితర అంశాలపై ప్రతి రోజు సమీక్షించుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 10 లక్షల 65 వేల మంది పాల్గొననున్నారన్నారు. ఇందులో భాగంగా జూన్ 14 వ తేదీన రిహార్సల్ గా మాస్ డెమాన్స్ట్రేషన్స్ నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారందరూ పాల్గొనేలా చూడాలన్నారు. వేదికల్లో గ్రీన్ మ్యాట్,తాగునీరు,.మెడికల్ కిట్స్ వంటి అన్ని సౌకర్యాలను ఏర్పాటుచే యాలని కలెక్టర్ ఆదేశించారు.. యోగా కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియో లను వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. థిమాటిక్ యోగా కార్యక్రమంలో భాగంగా జిల్లాలో జూన్ 17వ తేదిన 5 వేల మంది పారిశుధ్య కార్మికులతో నిర్వహించే యోగా కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. కర్నూలు నగరంలోని ఔట్ డోర్ స్టేడియం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు కలెక్టర్ కు వివరించారు. టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర బాబు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం కొరకే యోగా

## 17న 5 వేల మందితో యోగా
## కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు

కర్నూలు , జూన్ 12 (శ్రీచక్ర ): యోగ కార్యక్రమం మన ఆరోగ్య కోసమేనని దీనిని అందరూ అలవాటు చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు ప్రజలను కోరారు. గురువారం ఉదయం కర్నూలు పట్టణములో పర్యాటక ప్రదేశము మరియు చారిత్రాత్మక కట్టడమైన కొండారెడ్డి బురుజు దగ్గర చేపట్టిన యోగ కార్యక్రమంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ... మే 21 నుండి జూన్ 21 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో యోగా కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా పర్యాటక ప్రదేశమైన కొండారెడ్డి బురుజు వద్ద ఈరోజు యోగ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. యోగ మన ఆరోగ్యం కోసమేనని యోగా చేయడం వల్ల మనం ఆరోగ్యంగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. యోగ కార్యక్రమాలలో పాలుపంచుకునే వారి సంఖ్యను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దానికంటే ఎక్కువగా చేయగలిగామని తెలిపారు. ఈనెల 17వ తారీఖున అవుట్డోర్ స్టేడియంలో జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికుల తో మరియు స్థానికులతో కలిసి 5,000 మందితో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నా మని దానిని కూడా ఈ రోజు లాగా విజయవంతం చేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో అనేక యోగ కార్యక్రమాలు ఇంతవరకు నిర్వహించుకున్నామని, ఈ నెల 21వ తారీకు న జరుగు యోగ కార్యక్రమంలో పాల్గొనే దానికి కర్నూలు జిల్లా నుండి 10 లక్షల 70 వేల మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగా పర్యాటక ప్రదేశాలైన మంత్రాలయం పుణ్యక్షేత్రం , ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ , జగన్నాథ గట్టు , కొండారెడ్డి బురుజు మొదలగు ప్రదేశాలలో యోగా కార్యక్రమాలు






నిర్వహించుకుని యోగాతో పాటు టూరిజమును కూడా అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెక్స్ ను యోగాలో భాగస్వాములను చేసి మమ్ములను ఉత్సాహపరిచినందుకు ధన్యవాదాలు తెలుపుతూ భారత్ మాతాకీ జై , ఆంధ్ర ప్రదేశ్ కి జై అనే నినాదాలను సభికులతో పలికించారు.జిల్లా టూరిజం అధికారి యోగా కార్యక్రమాల ఇన్చార్జి విజయ మాట్లాడుతూ జిల్లాల్లో జరిగే ప్రతి యోగా కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఇందులో సహకరించిన అందరికీ, పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో యోగ కార్యక్రమాల లో పాలు పంచుకోవడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా కార్పొరేటర్ క్రైప పద్మ లతారెడ్డి తెలిపారు.మొట్టమొదట జ్యోతి ప్రజ్వలన గావించి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సీఈఓ జడ్పీ, సీఈవో సెట్కూర్, టూరిజం అధికారి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు.ఆయుష్ డాక్టర్ ప్రసాద్ యోగ విన్యాసాలకు వ్యాఖ్యాతగా వ్యవహరించారు. జిల్లా యోగా అసోసియేషన్ చిన్నారులు అడ్వాన్స్ యోగా , ఆర్టిస్టిక్ పెయిర్ యోగాను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి , సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిఎస్ఓ రాజా రఘువీర్, డిఎస్పి రాఘవేంద్ర ఆచారి, జిల్లా టూరిజం అధికారి విజయ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగ శివలీల, ఎన్సిసి కమాండెంట్ ప్రసాద్ , రాష్ట్ర యోగ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అవినాష్, ,జిల్లా ఆయుష్ అధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్, కార్పొరేటర్ లు క్రైప పద్మలతా రెడ్డి,నిలోఫర్, ఎన్ సిసి విద్యార్థులు, పాఠశాలల విద్యార్థులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు.

# 'పనులను వేగవంతం చేయండి

## నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు
## ఆశోక్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి పరిశీలన

కర్నూలు, జూన్ 12(శ్రీచక్ర): నగరంలో ప్రాధాన్యమున్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆశోక్ నగర్ రైల్వే అండ్ బ్రిడ్జి వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా సాధ్యమైనంత త్వరగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అశోక్ నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు నిలవకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, రూ.25 లక్షలతో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి ఇటీవలే





రాష్ట్ర మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన చేశారన్నారు. వీటిని అత్యవసర పనిగా భావించి అధిక ప్రాధాన్యతనిచ్చామని, పనులను వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. వర్షం పడినప్పుడు ఎప్పటికప్పుడు వర్షపునీరుని తొలగిస్తున్నామని, నిలవకుండా శాశ్వత చర్యలు సైతం తీసుకుంటున్నామని, పనులు పూర్తి అయ్యేవరకు ప్రజలు సంయమనం పాటించి నగరపాలకకు సహకరించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మనోజ్, తదితరులు పాల్గొన్నారు

# సెలవులకు టాటా...బడులకు బాట

## విద్యార్థులకు పుస్తకాలు,దుస్తులు పంపిణీ
## తొలి రోజున విద్యార్థులకు ఘన స్వాగతం
## పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ

తాండూర్ జూన్ 12, తాండూర్ మండల్ లోని చంద్రపల్లి పాఠశాల గురువారం ప్రారంభంఅయ్యింది.విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు ,దుస్తులు,బ్యాగులు పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపడం అభినందనీయమని అన్నారు. ఇంగ్లీష్ మీడియం బోధనతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. తొలిరోజు పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు హెడ్‌మాస్టర్, టీచర్లు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యా భోధన చేస్తున్నామని తెలిపారు. మెరుగైన వసతులు కల్పించడంతో పాఠశాలలో అడ్మిషన్లు పెరుగుతున్నాయని అన్నారు.అనంతరం పాఠశాల చైర్మన్ పెండ్యాల చంద్రకళ మాట్లాడుతూ ఇన్నాళ్లు ఆట పాటలు, తాత, అమ్మమ్మ, నానమ్మలతో హాయిగా గడిపిన విద్యార్థులు బడిబాట పట్టేందుకు సన్నద్ధం అవుతున్నారు. వేసవి సెలవుల తర్వాత పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు అడుగులు వేస్తున్నారు. అడుగిడుతున్న కొత్త విద్యా సంవత్సరంలో ఎప్పటిలాగే అన్ని పాఠశాలలు పున:ప్రారంభం.బోసిపోయిన బడి గోడలు కొత్త అందాలు సంతరించుకొన్నాయి. నెలన్నర నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చిన్నారుల కిలకిల రావాల ఆనందహేల గలగలా సవ్వడి చేసింది. అడుగులో అడుగు వేస్తూ బాల సైనికులు బడి ఒడిలోకి అడుగుపెట్టారు.దీంతో విద్యార్థులు తిరిగి బడిబాటపట్టనున్నారు. ఇన్నాళ్లు సెలవుల మజాను ఆస్వాదించి ఆటలు పాటలతో గడిపిన చిన్నారులంతా గురువారం నుంచి చదువుల ప్రపంచంలోకిఅడుగుపెట్టనున్నారు అన్నారు.సెలవుల్లో ఆటపాటలు.. బంధుమిత్రుల ఇళ్లలో కాలక్షేపం చేసిన బాలబాలికలు నేటి నుండి మళ్లీ బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తు ప్రైవేటు పాఠశాలల ఆర్భాటపు ప్రచారాలకు ధీటుగా ఇంటింటికి తిరుగుతు తల్లిదండ్రులను కలిసి పిల్లలను సర్కార్ బడుల్లోనే చేర్పించాల్సిందిగా ప్రచారం సాగించారు అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దర్ శ్రీనివాస్,ఆర్ ఐ పద్మజా,పిల్లల తల్లిదండ్రులు చంద్రకళ,వనిత,పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


# భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం : ఆర్డీఓ వేణుమాదవ్‌రావు



పెన్‌పహాడ్, జూన్ 12 : భూ సమస్యల సత్వర పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఆర్డీఓ వేణుమాదవ్‌రావు అన్నారు. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం ధూపహాడ్ గ్రామంలో గురువారం తాసీల్దార్ లాలూ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆయన ఆకస్మికంగా తనఖీ చేశారు. పలువురి రైతుల సమస్యలు అడిగి తెలుసుకుని వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, సుధీర్ఘకాలంగా పరిష్కారం కాని రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకుకోవచ్చన్నారు. భూ భారతి చట్టం ప్రజలకు, రైతులకు ఉపయోగపడేలా ఉందన్నారు. రెవెన్యూ సిబ్బంది మీకు అండగా ఉంటూ, మీ సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.ధూపహాడ్ గ్రామంలో రేషన్ దుకాణంలో సన్న బియ్యం మూడు నెలల కోటాను ఒకేసారి పంపిణీ చేయడంపై ఆర్డీఓ తనిఖీ చేశారు. చౌక ధరల దుకాణాలు సమర్థవంతంగా పనిచేయాలని, లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్డులు కలిగిన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించారు. చౌక దుకాణాల పనితీరును పర్యవేక్షించడం, పీడీఎస్ ప్రయోజనాలు పారదర్శకంగా, సమర్థవంతంగా ఉద్దేశించిన లబ్ధిదారులకు చేరేలా చూడటం కోసం నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రంజిత్ రెడ్డి, ఏఆర్ఐ అజీజ భేగం, సీనియర్ అసిస్టెంట్ రాధ పాల్గొన్నారు.

# బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించండి : అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్

కొత్తగూడెం అర్బన్, జూన్ 12 : బడి ఈడు బాలలందరూ బడిలోనే ఉండాలని, బాల కార్మికులుగా ఎవరూ మిగిలిపోకూడదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ (ఎయిడ్) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను ఆయన గురువారం తన చాంబర్‌లో




ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున బడి ఈడు పిల్లలందరినీ కూడా పాఠశాలలో చేర్పించాలని, ఎవరు కూడా పని ప్రదేశంలో ఉండవద్దని, బాలలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.'బడిబాట' కార్యక్రమం ప్రారంభమైనందున ప్రజలు, తల్లిదండ్రులు, అధికారులు అందరూ కలిసి నూరు శాతం పాఠశాలలో నమోదు జరిగే విధంగా కృషిచేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా రూపొందించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలలు ఎక్కడెక్కడ పని ప్రదేశాలలో ఉన్నారో గుర్తించాలని, జిల్లాలోని బడిఈడు బాలలందరూ తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎండి. షార్ఫోద్దీన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి హరి కుమారి, డీసీపీయూ యూనిట్ బాధ్యులు అజీజ్, నాగరాజు, ఎయిడ్ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ వి.రాజేశ్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రూ. 3,576 కోట్లతో పశు సంరక్షణ

## పశుసంవర్ధక శాఖ ప్రగతి నివేదిక బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి సుభాష్





రామచంద్రపురం , జూన్ 12( శ్రీచక్ర)పశుసంవర్ధక శాఖ వార్షిక ప్రగతి బ్రోచర్ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గురువారం ఆవిష్కరించారు. పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ కే వెంకటరావు, అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ సమక్షంలో ఆవిష్కరణ జరిగింది. కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో పశుసంవర్ధక శాఖకు రూ.3,576 కోట్లు వెచ్చించిందని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం నియోజవర్గం సంబంధించి రాయితీపై పశుగ్రాస విత్తనాలు, పశుదాన, పశు బీమా పథకం, రాయితీపై గోకులాలు, ఉచిత పశు వైద్య శిబిరాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 240 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే పశు సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ అధికారులు మాట్లాడుతూ రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పలువురు పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పనే కూటమి ప్రభుత్వం లక్ష్యం– మంత్రి సుభాష్





కాజులూరు, జూన్ 12(శ్రీచక్ర) రానున్న రోజుల్లో ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.కాజులూరు మండలం దుగ్గుదూరు శివారు పొలమూరుపాడులో గురువారం మనందరి చేతుల మీద త్రాగునీటి సరఫరా చేశారు.దీంతో గ్రామ ప్రజల చిరకాల వాంఛ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో తీరింది. గత 15 ఏళ్ల సంవత్సరాలుగా ఆ గ్రామ ప్రజలు త్రాగునీరు కోసం స్థానిక బావులు, ఆర్ ఓ ప్లాంట్ల మీద ఆధారపడి జీవిస్తున్నారు. మంత్రి సుభాష్ ఆదేశాలతో కుయ్యేరు గ్రామం నుంచి కోలంక గ్రామపంచాయతీకి వెళ్లే త్రాగునీటిని పొలమూరుపాడు గ్రామానికి అందించడం ద్వారా ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని మంచినీటి సమస్య తీరింది. దీంతో ఆ గ్రామ ప్రజలు మంత్రి సుభాష్ కు జేజేలు పలుకుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మీకు అండగా ఉంటాను అంటూ ఈసంధర్భంగా మంత్రి సుభాష్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామంలో సుమారు 30 మీటర్లు రోడ్డు నిర్మాణానికి ,అలాగే లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాలకు నీరు వెళ్లకుండా అడ్డగిస్తున్న ఒక రైతుపై చర్యలు తీసుకోవాలని రైతులందరూ వినతిపత్రం అందించడం ద్వారా సంబంధిత వ్యక్తిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాంబాబు, సర్పంచి పోతు వెంకటలక్ష్మి జ్యోతి కుమార్ కాజులూరు కోటిపల్లి సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షులు లఖాని కృష్ణ చైతన్య,దాట్ల విజయ గోపాల రాజు నామవానిపాలెం సర్పంచ్ భూపతిరాజువెంకటసూర్యనారాయణరాజు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు గ్రామీణ నీటి సరఫరా అధికారులు పాల్గొన్నారు.

# పసుపుమయమైన పత్తికొండ

## ఘనంగా టిడిపి శ్రేణుల ఏడాది పాలన విజయోత్సవ ర్యాలీ.

పత్తికొండ,కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి కావడంతో కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను నిర్వహించారు. గురువారం రోజున నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ లోని స్థానిక టిడిపి కార్యాలయం నుండి నాలుగు స్తంభాల సర్కిల్ వరకు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీను వారు నిర్వహించారు.ఈ ర్యాలీ సందర్భంగా పత్తికొండ మొత్తం పసుపుమయంగా మారిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టిడిపి నాయకులు అనిల్ చౌదరి లు విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని వారు తెలియజేశారు.వైసిపి వారు బురద చల్లే రాజకీయాలను మానుకోవాలని వారు హితవు పలికారు. పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాం బాబు ఆధ్వర్యంలో పత్తికొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు రామకృష్ణ,తిరుమలేష్, మధు,ఆదినారాయణ,షఫీ,సూరి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల అక్రమ కేసుల పై పార్లమెంట్ లో ప్రస్తావిస్తాను

**ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**
**హిందువుల పై ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలు తగవు**
**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

మైలార్ దేవ్ పల్లి, అత్తాపూర్ లోని దళితుల పై రేవంత్ సర్కార్ అక్రమ కేసులు నమోదు చేసి జైల్ కు తరలించడం అన్యాయమని, అక్రమ కేసు ల పై పార్లమెంట్ లో ప్రస్తావిస్తనాన్ని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మైలార్ దేవ్ పల్లి లో గత మూడు రోజుల క్రితం జంతు ఖభేరాలను వాంబే కాలనీలోని దళితవాడకు తరలిస్తుండగా కొందరు యువకులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. దింతో పోలీసులు దాదాపు 21 మందిని అరెస్ట్ చేసి చంచల్ గూడ జైల్ కు తరలించిన విషయం తెలిసిందే. గురువారం చంచల్ గూడ జైల్ లోని హిందు దళిత కార్యకర్తలను కొండ విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు యాదవ్, మనోహర్ రెడ్డి, కొమురయ్య, భూపాల్, నిరంజన్ యాదవులు పరామర్శించారు. అంతరం ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దళితవాడలో జంతు వ్యర్ధ పదార్థాలను వేసిన ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేయాలి, కానీ అధికారులు మాత్రం ఏం ఐ ఎం తొత్తులుగా మారి హిందువుల పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారు. సంబంధం లేనివారిని అరెస్టు చేసి జైల్ కు తరలిస్తున్నారు.

# రూ. 125 కోట్లతో రామచంద్రపురం నియోజవర్గం అభివృద్ధి

**నిరుద్యోగములేని, సువర్ణ రామచంద్రపురం లక్ష్యం**
**ఏడాదిలో హామీలన్నీ నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం మాది**
**కూటమి ఏడాది పాలనపై మంత్రి సుభాష్ సంతృప్తి**



రామచంద్రపురం , జూన్ 12(శ్రీచక్ర)గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో పలు అభివృద్ధి చేసామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రామచంద్రపురంలో విజయోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది కూటమిపాలన అభివృద్ధి, సంక్షేమం దిశగా సాగిందని అన్నారు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకొని కూటమి ప్రభుత్వం జన రంజక పాలన అందిస్తుందన్నారు. ప్రజలందరి ఆకాంక్షల మేరకు పని చేస్తూ ప్రజా ప్రభుత్వంగా, మంచి ప్రభుత్వంగా మన్ననలు పొందుకున్నామని మంత్రి పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజవర్గాన్ని ప్రత్యేకంగా తీసుకుని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నా అన్నారు.రూ. 125 కోట్ల రూపాయల నిధులు నియోజకవర్గానికి మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ద్రాక్షారామంలో ఇండస్ట్రియల్ పార్కు నిర్మాణం కోసం 11.5 కోట్లు, వెల్ల గ్రామం వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి 3.3 కోట్లు, రామచంద్రపురం డిగ్రీ కళాశాలకు 5 కోట్లు, నాబార్డు ద్వారా మేజర్ కనెక్టింగ్ రోడ్లు 9 కోట్లు, ఆర్ అండ్ బి ద్వారా గుంతల రోడ్డు నిర్మాణానికి 8 కోట్లు, గొల్లపాలెం -కుయ్యేరు రోడ్డుకు 32 కోట్లు, రామచంద్రపురం పురపాలక సంఘం ద్వారా అభివృద్ధి పనులు 16.19 కోట్లు, ఎంపీ లాడ్స్ ద్వారా 60 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా 19.35 కోట్లు, సిసి రోడ్లు, డ్రైలు నిర్మాణానికి 17.22 కోట్లు, పిఎం కిసాన్ ద్వారా 3 కోట్లు, అంగన్వాడి నిధులు 4 కోట్లు, ఇరిగేషన్ పనుల కోసం 8 కోట్లు, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 90 లక్షలు, పశుసంవర్ధక ద్వారా 2.5 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేపట్టమన్నారు. ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా మహిళలకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 30 జాబ్ మేళాలు నిర్వహించి 2 వేలకు ఉద్యోగాలు ఇవ్వగలిగా మన్నారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా రామచంద్రపురంలో ఒక ఆసుపత్రి నిర్మించి అన్ని రకాల వైద్య సేవలు, భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే 4 ఫ్రీజర్ బాక్సులు, 2 వాటర్ ట్యాంకులు సమకూర్చామన్నారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం గాలికొదిలి వేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల సంక్షేమానికి పూర్తిస్థాయిలో తోడ్పాటు అందిస్తున్నామన్నారు. డూప్లికేషన్ పేరుతో ఆపిన పథకాలు మళ్లీ పునరుద్ధరించి అమలు చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో కొత్తగా ఏడు ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి దెబ్బతిందని, పెద్ద పరిశ్రమలను కమిషన్లకు కక్కుర్తి పడి రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి పార్టీ అభివృద్ధి చూడలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా డైవర్స్ పాలిటిక్స్ మాని బుద్ధిగా ఉండకపోతే, ప్రజలు క్షమించారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, కొత్త పరిశ్రమల స్థాపన కోసం, నిరుద్యోగ నిర్మూలన కోసం సుమారు 8 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చి, ఐదు లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కూటమి పాలనకు ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, వారి ఆకాంక్షకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి సుభాష్ పేర్కొన్నారు.

# ఎన్నికల హామీలను అమలుపరచడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**హామీలను అమలు చేసి సంబరాలు చేసుకోవాలి.**
**వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్**

తుగ్గలి,సార్వత్రిక శాసనసభ,పార్లమెంటు లకు సంబంధించిన ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ అన్నారు.గురువారం జీ.ఎర్రగుడి గ్రామంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి ఒక సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు.ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన 50 సంవత్సరాల దాటిన బీసీలకు పింఛన్ మంజూరు చేస్తామన్న హామీ నెరవేర్చలేదన్నారు.18 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ 1500 ఇస్తానన్న హామీ నెరవేర్చలేదన్నారు. ఉచిత బస్సు హామీ నెరవేర్చలేదన్నారు. రైతులకు రూ 20 వేలు ఇస్తామన్న ఇంతవరకు ఒక్క రూపాయి రైతు ఖాతాలోకి జమ చేయలేదన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగం కూడా నిరుద్యోగులకు ఇవ్వలేదన్నారు .రూ 3 వేలు నిరుద్యోగ భృతి కూడా ఇవ్వలేదన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కూడా చెల్లించలేదన్నారు.కనీసం ఒక రేషన్ కార్డు కానీ,ఒక పక్కా గృహం కానీ,ఒక కొత్త పింఛన్ గాని కూటమి ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. ఇవేకాక ఇంకా 124 హామీలు ఇచ్చారని వాటిలో ఏ ఒక్కటి హామీ కూడా నెరవేర్చలేదన్నారు.ఎన్నికల హామీలను నెరవేర్చిన తర్వాత టిడిపి నాయకులు సంబరాలు చేసుకోవాలని,ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడంతో ప్రజలు కూటమి పార్టీలపై విసిగించుకుంటున్నారని అన్నారు.ఈ హామీలు అమలు చేసే దాకా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతుందని వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్ తెలిపారు.

# ఏడాదిలో ఎంతో పరిణితి

విజయవాడ, జూన్ 12 నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాల తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్.ఏపీ భవిష్యత్తుతో ముడిపడిన నాయకుడు నారా లోకేష్. ఇంతింతై వటుదింతై అన్నట్టు నారా లోకేష్ తనను తాను ఆవిష్కరించుకున్నారు. ఇబ్బందులతోపాటు చిక్కుముళ్లను అధిగమించి భావి నాయకుడిగా ఏపీ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకున్నారు. నియంతృత్వాన్ని, నిర్బంధాలను దాటుకొని తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా, తెలుగుదేశం పార్టీని నడిపించే సైనికుడిగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. టిడిపిని నడిపించే భావి నాయకుడిగా పార్టీలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకోగలిగారు. ప్రభుత్వంలో సైతం కీలక పాత్ర పోషిస్తూ.. ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. నిజమైన నాయకుడు ఇలా ఉండాలి అనే మాదిరిగా ప్రత్యర్థుల నుంచి సైతం అభినందనలు అందుకున్న నేత నారా లోకేష్.నారా లోకేష్ అంటే ఒక వ్యక్తి కాదు.. శక్తి అంటున్నారు రాజకీయ ప్రత్యర్థులు. మొన్నటి వరకు రాజకీయాలు తెలియవు.. సమర్థుడు కాదు అంటూ ముద్ర వేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏం రాజకీయాలు చేస్తున్నారు రా అంటూ ప్రత్యర్థుల సైతం ఆశ్చర్యపోయేలా చేస్తున్నారు నారా లోకేష్. ప్రస్తుతం రెడ్ బుక్ క్రియేటర్ గా ప్రతిపక్ష పార్టీలకు బ్రాండ్ అంబాసిడర్ గా మారిపోయారు లోకేష్. లోకేష్ 1.0 ఒక ఎత్తు.. 2.0 అన్నది మరో ఎత్తు అన్నట్టు విశ్వరూపం చూపిస్తున్నారు. ఈ రోజున ఆయన పార్టీలో ప్రభుత్వంలో తనదైన ముద్ర వేసుకున్నారు. తండ్రి చంద్రబాబును అనుసరిస్తూనే పాలిటిక్స్ లో తనకంటూ ఒక కొత్త వరవడిని సృష్టించుకున్నారు. తండ్రి ఐటి అంటే కుమారుడు వాట్సాప్ గవర్నెన్స్ ని తెచ్చారు. ఎన్నో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నారు.నారా లోకేష్ ను నిశితంగా పరిశీలిస్తే ఆయన మెచ్యూరిటీ లెవెల్స్ గణనీయంగా పెరిగాయి అని ఒప్పుకోక తప్పని పరిస్థితి. ఆయన ప్రభుత్వ మంత్రిత్వ శాఖల పట్ల పూర్తి అవగాహనతో ఉన్నారు. లోకేష్ ప్రసంగాలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి. అందుకే తెలుగుదేశంలో భావి నాయకుడిగా లోకేష్ కీర్తించబడుతున్నారు. లోకేష్ ఇంటా గెలిచారు.. రచ్చ కూడా గెలుస్తున్నారు. అటు బిజెపి అగ్రనాయకత్వం సైతం లోకేష్ విషయంలో సానుకూలత ప్రదర్శిస్తోంది. ఏ నోటితో అయితే లోకేష్ వారసత్వ రాజకీయం పై మాట్లాడారో.. అదే నరేంద్ర మోడీ ప్రత్యేకంగా విందుకు పిలిచారంటే లోకేష్ పరిమితి ఏ స్థాయిలో పెరిగిందో గుర్తుచేసుకోవాలి. ఒక్కమాటలో చెప్పాలంటే లోకేష్ టిడిపి భావి నాయకుడు. అందులో ఎంతవరకు అనుమానం లేదు. కానీ ఆయన కూటమిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న తీరు మాత్రం అభినందనలు అందుకుంటుంది.

# ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ (వైద్యులు) జీతాలు పెంచాలి

### విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిమాండ్

విశాఖపట్నం,విశాఖ వైద్య విజ్ఞాన సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులకు జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారువిశాఖపట్నం విమ్స్ హాస్పిటల్ లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు తమ మౌన నిరసన తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధుల్లో చేరి మూడేళ్లు దాటిన 92,000 జీతానికే విధులు నిర్వహిస్తున్నామని, కాంట్రాక్టర్ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్లో పలాస కిడ్నీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు దాదాపు లక్ష 60,000 ఇస్తున్నారని అదే క్యాడర్ కు చెందిన తమకు మాత్రం 92000 ప్రభుత్వం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పీజీ స్టూడెంట్స్ స్టైఫండ్ మాకంటే ఎక్కువ వస్తుంది అని అన్నారు మూడేళ్లు దాటినప్పటికీ రెన్యువల్ చేయలేదని భవిష్యత్తులో పెంచిన జీతాలతో కాంట్రాక్టు రెన్యూ చేయాలని విమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోరారు కోరారు. అయితే కేవలం ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మాత్రమే రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేస్తున్నామని 11 గంటలకు యధావిధిగా విధులు నిర్వహిస్తామని తెలియజేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మా ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యశాఖ మంత్రులు అర్థం చేసుకొని తమకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరినట్లు విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.

# సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం...

చాగలమర్రిమండల కేంద్రమైన చాగలమర్రి లోని అంగన్వాడి కేంద్రాలలో గురువారం అంగన్వాడి టీచర్లు చిన్నపిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం వేద పండితులసమక్షంలో వేదమంత్రాల మధ్య చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఆళ్లగడ్డ ప్రాజెక్ట్ సిడిపిఓ తేజస్విని, మండల సూపర్వైజర్ సుశీల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్వాడి పిలుస్తోంది అనే కార్యక్రమం ద్వారా అంగన్వాడి బడి ఈడు పిల్లలను అంగన్వాడి రికార్డులలో నమోదు చేసుకుంటున్నామన్నారు. ఇంటింటా వెళ్లి అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యనుంచే ఉన్నత శిఖరాలను అధిరోహించుటకు అంగన్వాడి కేంద్రాలే పునాదులు అన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కేంద్రాలలో వైద్య సేవలతో పాటు టీకాలు వేయించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల నుంచి ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని కూడా సకాలంలో పొందాలన్నారు. మాత శిశు సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం అని వారు తెలిపారు.

# కమలం క్యాడర్ లో నిరుత్సాహం

### నమ్ముకున్న వాళ్లకు రాని పదవులు

విజయవాడ, జూన్ 12, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పురంధ్రీశ్వరిపై వత్తిడి పెరుగుతున్నట్లుంది. ఒకవైపు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ బీజేపీ నేతలకు అన్యాయం చేస్తుందన్నది పార్టీలో అందరి నోటా వినిపిస్తున్న మాట. కేంద్ర నాయకత్వంపైనా, ఇటు ముఖ్యమంత్రి చంద్రబాబుపైన వత్తిడి తెచ్చి ఎక్కువ పదవులను రాబట్టుకునేలా ప్రయత్నించడంలో పురంధ్రీశ్వరి విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పురంధ్రీశ్వరి పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన తర్వాత మొన్నటి ఎన్నికల్లోనూ తక్కువ స్థానాలను పొత్తులో భాగంగా తీసుకున్నారని, అదే సమయంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ అన్యాయం చేస్తున్నా పెదవి విప్పడం లేదని కొందరు నేతలు అంటున్నారు. బీజేపీకి కేటాయించిన నాలుగైదు పోస్టుల్లోనూ తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చి బీజేపీలో చేరిన వాళ్లకు మాత్రమే నామినేటెడ్ పదవులు దక్కుతున్నాయని, బీజేపీలో తొలి నుంచి ఉన్నవారికి, పార్టీలో సుదీర్ఘకాలం నుంచి పనిచేస్తున్న వారికి పదవులు ఇప్పించుకోవడంలో చిన్నమ్మ ఫెయిల్ అయ్యారని సొంత పార్టీ నేతలేఅంటున్నారు. సామాజికవర్గం కోణంలో కూడా పదవుల పంపిణీ బీజేపీకి కేటాయించిన విషయంలో జరగలేదని అంటున్నారు. రాజ్యసభ, ఎమ్మెల్సీ పదవుల విషయంలో కేంద్రపార్టీ నాయకత్వం తొలి నుంచి పార్టీలో ఉన్నవారికి పదవులు ఇస్తుంటే, నామినేటెడ్ పదవులు మాత్రం ఇతరపార్టీల నుంచి వచ్చిన వారికి ఇవ్వడమేంటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తన ప్రమేయం ఏమీ లేదని... పురంధ్రీశ్వరి అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలోనూ తన ప్రమేయం ఏమీ లేదని చెబుతున్నారు. కేవలం కేంద్ర నాయకత్వం సూచనల మేరకే అన్ని పదవుల భర్తీ జరుగుతుందని చెబుతున్నారు. పురంధ్రీశ్వరి రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలిగా ఉన్నప్పటికీ తన ప్రమేయం లేకుండానే నేరుగా టీడీపీ నాయకత్వం కేంద్రంలోని పెద్దలతో మాట్లాడి పదవులను భర్తీ చేస్తున్నారని అంటున్నారు. బీజేపీ నాయకులు మాత్రం తమకు పదవులు దక్కకపోవడానికి కారణం పురంధ్రీశ్వరిమెతకవైఖరి అని చెబుతున్నారు. పట్టుబట్టే నైజం లేకపోవడం వల్లనే చాలా పదవులు తమకు రాకుండా కోల్పోవాల్సి వస్తుందని, ఇకనైనా త్వరలో బర్తీ కానున్న పోస్టుల్లో బీజేపీ నేతలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని చిన్నమ్మపై వత్తిడి తెచ్చేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారు.

# వన్ ఇయర్ లో ఏం చేశారంటే...

విజయవాడ, జూన్ 12, ఏపీలో కూటమి అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఫోకస్ పెట్టింది.. రాజధాని అమరావతి, పోలవరం, రోడ్లకు మరమ్మతులతో పాటుగా సూపర్ సిక్స్లో భాగంగా వరుసగా పథకాలను అమలు చేస్తోంది. పింఛన్ డబ్బుల్ని రూ.4వేలకు పెంచారు.. డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకున్నారు. పంచాయతీలకు నిధులు, గ్రామాల్లో రోడ్లు, రైతులకు సాయం, ఉద్యోగాల భర్తీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. రాజధాని అమరావతి పనులు మళ్లీ మొదలయ్యాయి.. పోలవరం ప్రాజెక్టుకు మళ్లీ పనులు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధికి రూ.990 కోట్ల నిధులు ఇచ్చింది. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే 4 వేల కిలోమీటర్ల రోడ్లు వేసింది.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో 13,218 గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించి ప్రపంచ రికార్డు సాధించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా 20 వేలకు పైగా గ్రామీణ పేదలకు మినీ గోకులాలు నిర్మించారు. పశువుల దాహార్తి తీర్చేందుకు గ్రామాల్లో 20 వేల నీటి తొట్టెలను ఏర్పాటు చేశారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఔఖఅ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, శ్రీసిటీలో రూ.5 వేల కోట్లతో ఒఉ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ, రూ.65 వేల కోట్లతో రిలయన్స్ కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్లు, అనకాపల్లిలో రూ.1.35 లక్షల కోట్లతో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నంలో రూ.96,862 కోట్లతో ఃఅఖఒ రిఫైనరీ, రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో ఓఓఇ పార్కులు ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఇలా భారీగా పెట్టుబడులు వచ్చాయి.ఎన్డీఏలో టీడీపీ ముఖ్యమైన భాగస్వామిగా ఉండటంతో కేంద్రం రాష్ట్రానికి సహాయం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ఈ అవకాశాన్ని రాష్ట్ర అభివృద్ధి కోసం పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. రాజధాని అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు, విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,400 కోట్లు సాధించారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికవాడలకు కేంద్రం రూ.5 వేల కోట్లు ఇచ్చింది.విశాఖకు రైల్వే జోన్ మంజూరు చేయడంతో పాటు నిర్మాణ పనులు మొదలయ్యేలా చూసింది. రూ.72 వేల కోట్ల హైవే ప్రాజెక్టులు, రూ.70 వేల కోట్ల రైల్వే ప్రాజెక్టు పనులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రూ.2245 కోట్లతో అమరావతికి 57 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేసింది.మిగిలిన పథకాల విషయానికి వస్తే.. దీపం-2 కింద 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశారు.. మత్స్యకారుల సేవ పథకం ద్వారా రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించారు.. 21 ప్రధాన దేవాలయాల్లో నిత్య అన్నదాన పథకాన్ని తీసుకొచ్చారు. ఈ నెలలోనే "అన్నదాత సుఖీభవ" పథకాన్ని కూడా అమలు చేయనున్నారు. ఉచిత ఇసుక విధానాన్ని అమలులోకి తెచ్చారు. ఇవాళ "తల్లికి వందనం" నిధులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులోకి రానుంది. అంతేకాదు చిష్ట్రజీబిబంజూజూ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా 350 రకాల సేవలు అందిస్తున్నారు. దేవాలయాల్లో నాయి బ్రాహ్మణుల వేతనాలను రూ.25 వేలకు పెంపు.. చేనేతలకు ఊూ ఎత్తివేశారు, పవర్ లూమ్స్ కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించారు.. స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.వీటితో పాటుగా టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేయడంతో పాటు యాప్ ల భారం తగ్గించారు. ఉద్యోగులకు ఏడాది కాలంలో రూ.7500 కోట్లు విడుదల చేశారు. . అంగన్వాడీలు, ఆశాలకు రూ.1.5 లక్షల మేర లాభం చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేశారు. పోలీసులకు రూ.213 కోట్ల సరెండర్ లీవుల సొమ్ము విడుదల చేశారు. యువతకు ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో 5 చోట్ల రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లు ఏర్పాటు చేస్తున్నారు. విశాఖలో ːఆూతో ఒప్పందం చేసుకుని స్థలం కేటాయించారు. అమరావతిలో క్వాంటం వ్యాలీకి భూములు కేటాయించారు. ఇలా ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారు. ఎలాగైనా 2029 నాటికి అమరావతి, పోలవరం ప్రాజెక్టును ఓ కొలిక్కి తీసుకురావాలని భావిస్తోంది కూటమి ప్రభుత్వం. కేంద్రం సహకారంతో వచ్చే నాలుగేళ్లు అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగిస్తామంటోంది కూటమి ప్రభుత్వం. ప్రధానంగా కూటమి ప్రభుత్వానికి నిధుల సమస్య వెంటాడుతుండగా.. కేంద్రం సహకారంతో ముందుకు సాగుతామంటున్నారు. ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరో వైపు అభివృద్ధిని కొనసాగించాలంటే అంత ఆషామాషీ కాదు.. వచ్చే నాలుగేళ్లు ఎన్నో సవాళ్లు ఎదురవ్వడం ఖాయమనే చెప్పాలి. మరి చంద్రబాబు తనకు ఉన్న అనుభవంతో ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# 16 గజాల్లో 3 అంతస్తులా..కూల్చేయండి

ఏలూరు, జూన్ 12, 16 గజాల స్థలంలో మూడంతస్తుల భవనం నిర్మిస్తుండటం పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో చర్చనీయాంశమైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి వెళ్లినప్పుడు ఈ నిర్మాణం చూసి ఆశ్చర్యపోయారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని వెంటనే కూల్చివేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. తక్కువ స్థలంలో ఇంత పెద్ద నిర్మాణం ఎంతవరకు సురక్షితమని ప్రజలు అనుకుంటున్నారు.16 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవనం కట్టడం సాధ్యమా.. నో డౌట్ అసాధ్యమనే సమాధానం వస్తుంది. కానీ ఓ వ్యక్తి మాత్రం 16 గజాల స్థలంలో మూడంస్తుల భవనాన్ని నిర్మించాడు. ఏం జరిగిందని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు తెలిశాయి.. ఈ భవనం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమగోదావర జిల్లా ఉండి నియోజకవర్గంలో నిర్మించడం విశేషం. పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులో 16 గజాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.. దీనిని చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు సీసీ రోడ్డు ప్రారంభోత్సవానికి ఆ ప్రాంతానికి వెళ్లారు.. ఈ భవనాన్ని చూసి షాకయ్యారు. అనుమతులు లేకుండా కడుతున్నారని తెలుసుకుని పంచాయతీ కార్యదర్శిని వెంటనే కూల్చివేయాలని ఆదేశించారు.పాలకోడేరు మంగయ్య చెరువు సమీపంలో చిన్న స్థలంలో ఈ భవనం కడుతుండటం చర్చనీయాంశమైంది. రోడ్డు పక్కన స్థలం ఉండటంతో చాలామంది ఆసక్తిగా చూస్తున్నారు. ఈ క్రమంలోనే రఘురామ కంటపడింది. స్థానికులు అనుమతులు తీసుకోలేదని చెప్పడంతో డిప్యూటీ స్పీకర్ సీరియస్ అయ్యారు. పంచాయతీ కార్యదర్శిని పిలిచి.. ఆ భవనాన్ని అనుమతి లేకుండా నిర్మిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.. ఆ భవనాన్ని కూల్చివేయాలని ఆదేశించారు. దీంతో ఈ భవనం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అంత తక్కువ స్థలంలో మూడు అంతస్తులు నిర్మించడం అంత సేఫ్ కాదంటున్నారు.హైదరాబాద్లో కూడా ఓ వ్యక్తి 8 గజాల్లో రెండు అంతస్తుల భవనాన్ని నిర్మించి అందరికి షాకిచ్చాడు. రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ మండలం కుంట్లూరులో ఒక వ్యక్తి తన స్థలాన్ని ప్లాట్లుగా అమ్మారు. అందులో 8.8 గజాల స్థలం మిగిలింది.

# దసరా నుంచి మెట్రో పనులు షురూ...

విశాఖపట్టణం, జూన్ 12, విశాఖ మెట్రో ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ ఏడాది అక్టోబర్లో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్రమంలోనే కీలక ముందడుగు పడింది. ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ అధికారులు, మెట్రో రైలు అధికారులు విశాఖలో పర్యటించారు. మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మూడు కారిడార్లతో 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని డీపీఆర్ రూపొందించిన సంగతి తెలిసిందే.విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు కోసం నిర్దేశించిన ప్రాంతాలను ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో రైల్ అధికారులు సోమవారం పరిశీలించారు. అనంతరం.. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు గురించి కీలక వివరాలు వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును 46.22 కి.మీ మేరకు నిర్మించనున్నట్లు



తెలిపారు. విశాఖ మెట్రోలో మొత్తం 42 స్టేషన్లు ఉంటాయని వెల్లడించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ కోసం రూ.11000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్లు ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి వెల్లడించారు. కొమ్మాది నుంచి కూర్మన్నపాలెం వరకూ.. మెట్రో స్టేషన్ల కోసం నిర్దేశించిన ప్రాంతాలను పరిశీలించినట్లు వెల్లడించారు.మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజక్టు నిర్మాణ పనులను అక్టోబర్ నుంచి ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఏపీ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇదే విషయాన్ని ఇటీవల వెల్లడించారు. విశాఖ మెట్రో పనులను అక్టోబరులో ప్రారంభిస్తామని.. డబుల్ డెక్కర్ విధానంలో నిర్మించేలా డీపీఆర్ రూపొందించినట్లు నారాయణ ఇటీవల వివరించారు. మరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు కన్సల్టెన్సీ నియామకం కోసం.. అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ ఏప్రిల్ నెలాఖరులో బిడ్లను కూడా ఆహ్వానించిందిమరోవైపు విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మూడు కారిడార్లలో నిర్మించాలని డీపీఆర్ రూపొందించారు. మొదటి దశలో మూడు కారిడార్లలో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. మొత్తం 46.22 కి.మీ. మేరకు 42 స్టేషన్లతో విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు. విశాఖ స్టీల్ ప్లాంటు-కొమ్మాది కూడలి వరకు ఒక కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ 34.40 కి.మీ మేర ఉండనుంది. ఈ కారిడార్లో 29 మెట్రోస్టేషన్లు ప్రతిపాదించారు. అలాగే గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు వరకు రెండో కారిడార్ నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కారిడార్లో 5.07 కి.మీ.లలో 6 స్టేషన్లు ఉండనున్నాయి. తాటిచెట్లపాలెం - చినవాల్తేరు 6.75 కిలోమీటర్ల మేరకు మూడో కారిడార్ నిర్మించనున్నారు. ఈ కారిడార్లో 7 మెట్రో స్టేషన్లు ఉండనున్నాయి.అలాగే విశాఖ మెట్రో ప్రాజెక్టులో ఐదు ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు కూడా ఉండనున్నాయి. రెండు, మూడు ప్రాంతాలను కలుపుతూ ఐదు చోట్ల ఈ ఇంటిగ్రేటెడ్ మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఎన్ఏడీ కూడలి, తాటిచెట్లపాలెం, గురుద్వారా కూడలి, మద్దిలపాలెం, హనుమంతువాక కూడలి వద్ద ఈ సమీకృత మెట్రో స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ఇక విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టు కోసం కేంద్రం అందించే సహకారంతో పాటుగా.. బ్యాంకుల నుంచి రుణం సేకరించనున్నారు. ఆందులో భాగంగానే ఏడీబీ ప్రతినిధులు సోమవారం విశాఖలో పర్యటించారు.

# వైజాగ్ నుంచి నేరుగా అబుదాబి

విశాఖపట్టణం, జూన్ 12,ఆంధ్రప్రదేశ్ నుండి విదేశాలకు కనెక్టివిటీని పెంచేందుకు విశాఖపట్నం-అబుదాబి మధ్య విమాన సర్వీసులు ఈ నెల 13 నుండి ప్రారంభం కానున్నాయి. ఇండిగో ఎయిర్లైన్స్ ఈ సేవలను వారానికి నాలుగు రోజులు నడవనుంది. జూన్ 15 నుండి విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య కూడా విమాన సర్వీసు ప్రారంభమవుతుంది. విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. జులై 2 నుండి విజయవాడ నుండి కర్నూలుకు ఇండిగో విమాన సర్వీసును ప్రారంభించనుంది.ఆంధ్రప్రదేశ్ నుంచి విదేశాలకు కనెక్టివిటీలో మరో ముందడుగు పడింది. విశాఖపట్నం-అబుదాబి మధ్య అంతర్జాతీయ విమాన సేవలు ప్రారంభంకానున్నాయి. ఈ నెల 13 (శుక్రవారం) నుంచి ప్రారంభించనున్నట్లు ఇండిగో ఎయిర్లైన్స్ ప్రతినిధులు తెలిపారు. విశాఖపట్నం-అబుదాబి మధ్య నడిచే ఈ విమానం సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో (వారానికి నాలుగు రోజులు).. విశాఖ విమానాశ్రయం నుంచి ఉదయం 9.45 గంటలకు బయల్దేరి వెళుతుందని పేర్కొన్నారు. ఈ విమానం తిరుగు ప్రయాణంలో అబుదాబి నుంచి అదే రోజు మధ్యాహ్నం 2.35 గంటలకు బయల్దేరి విశాఖపట్నంకు చేరుకుంటుందని తెలిపారు.అలాగే విశాఖపట్నం-భువనేశ్వర్ మధ్య విమాన సర్వీసు జూన్ 15 నుంచి ప్రారంభంకానుంది. ఈ విమానం మధ్యాహ్నం 1.55కి విశాఖపట్నం చేరుకొని తిరిగి 2.25కి భువనేశ్వరకు వెళ్తుంది అన్నారు. ఇటు జూన్ 2 నుంచి విజయవాడ-బెంగళూరు మధ్య ఎయిరిండియా ఎక్స్ప్రెస్ సర్వీసులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మరోవైపు ఇండిగో విమానయాన సంస్థ జులై 2 నుంచి విజయవాడ నుంచి కర్నూలుకు విమాన సర్వీసును ప్రారంభించనుంది. దక్షిణ భారత సేల్స్ డైరెక్టర్ సౌరభ్ సచ్దేవా ఈ విషయాన్ని తెలిపారు.విజయవాడ నుంచి దుబాయ్, సింగపూర్లకు కూడా విమాన సర్వీసులు నడపాలని ఏపీ ఛాంబర్స్ కోరింది. గతంలో సింగపూర్కు ఇండిగో విమానాలు నడిపినప్పుడు మంచి స్పందన వచ్చిందని ఛాంబర్స్ గుర్తు చేసింది. ఈ మేరకు సౌరభ్ సచ్దేవా బృందం ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడు పొట్లూరి భాస్కర్రావుతో సమావేశమైంది. గతంలో ఇండిగో సింగపూర్కు విమానాలు నడిపినప్పుడు 80 శాతం సీట్లు నిండాయని గుర్తు చేశారు. దుబాయ్, సింగపూర్లకు విమాన సర్వీసులు చాలా అవసరమన్నారు. త్వరలో ప్రారంభంకానున్న ఈ సర్వీసుల ద్వారా ఆంధ్రప్రదేశ్, ఒడిశా మధ్య సంబంధాలు బలోపేతమవుతాయన్నారు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఈ కొత్త విమాన సర్వీసుల ద్వారా ఏపీ రాజధాని ప్రాంతాన్ని భారతదేశంలో ప్రధాన టెక్ హబ్లలో ఒకటైన బెంగళూరుకు అనుసంధానం కావొచ్చు అన్నారు. ఇటు విశాఖ-భువనేశ్వర్ సర్వీసుతో రెండు తూర్పు తీర నగరాల మధ్య వాణిజ్య, పర్యాటక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి దోహదపడుతుంది అన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## ఆ ఐదుగురు ఔట్.. కేకేఆర్ వదిలేసే ఆటగాళ్ల జాబితా ఇదే

ఐపీఎల్ 2025 సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) తీవ్రంగా నిరాశపరిచింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన కేకేఆర్.. పేలవ ప్రదర్శనతో కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేకపోయింది. స్టార్ ఆటగాళ్ల వైఫల్యం ఆ జట్టు కొంపముంచింది. కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకటేశ్ అయ్యర్ తీవ్రంగా నిరాశపర్చగా.. భారీ అంచనాలు పెట్టుకున్న రింకూ సింగ్, వెంకటేశ్ అయ్యర్, క్వింటన్ డికాక్ తేలిపోయారు. దాంతో కేకేఆర్ 14 మ్యాచ్‌లకు ఐదు మాత్రమే గెలిచి 8వ స్థానంలో నిలిచింది. వర్షం కారణంగా రెండు మ్యాచ్‌లు రద్దవ్వడం కూడా కేకేఆర్ ప్లే ఆఫ్స్ అవకాశాలపై ప్రభావం చూపింది.ఈ వైఫల్యం నేపథ్యంలోనే ఐపీఎల్ 2026 మినీ-వేలానికి ముందు జట్టులో మార్పులు జరిగే అవకాశం కనిపిస్తోంది. జట్టు బలహీనతలను సరిదిద్దుకోవడంతో పాటు పర్స్ వాల్యూను పెంచుకునేందుకు కేకేఆర్ అవసరం లేని ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది.ఐపీఎల్ 2024 సీజన్‌లో



టైటిల్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన వెంకటేశ్ అయ్యర్‌ను కేకేఆర్ రూ. 23.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ ఈ సీజన్‌లో అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. 11 మ్యాచ్‌ల్లో కేవలం 20.28 సగటుతో 142 పరుగులు మాత్రమే చేశాడు. ఈ క్రమంలోనే వెంకటేశ్ అయ్యర్‌ను వేలంలోకి వదిలేసే అవకాశం ఉంది. ముఖ్యంగా పర్స్ వాల్యూను పెంచుకోవడానికి అయ్యర్‌ను వదిలేయవచ్చు. వేలంలో తక్కువ ధరకు అతన్ని తిరిగి కొనుగోలు చేసే అవకాశం కూడా ఉంది.ఓపెనర్‌గా అదిరిపోయే ఆరంభాలు అందిస్తాడని భావించిన క్వింటన్ డికాక్ తీవ్రంగా నిరాశ పరిచాడు. ఐపీఎల్ 2025 సీజన్ మెగా వేలంలో ఈ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కోసం కేకేఆర్ రూ. 3.60 కోట్లు ఖర్చు చేసింది. కానీ అతను 8 మ్యాచ్‌ల్లో 21.71 సగటుతో 152 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో రాజస్థాన్ రాయల్స్‌పై 97 పరుగులతో అజేయంగా నిలిచాడు. మిగతా మ్యాచ్‌ల్లో దారుణంగా విఫలమయ్యాడు. అతని స్థానంలో రెహమనుల్లా గుర్బాజ్‌ను ఆడించగా.. అతను కాస్త మెరుగైన ప్రదర్శన చేశాడు. ఈ క్రమంలోనే డికాక్‌ను వదిలేసి భారత వికెట్ కీపర్‌ను తీసుకనే ప్రయత్నం కేకేఆర్ చేయవచ్చు.సౌతాఫ్రికా స్టార్ పేసర్ అన్రిచ్ నోర్జేను కేకేఆర్ రూ. 6.50 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం 2 మ్యాచ్‌లే ఆడి ఒక వికెట్ తీసాడు. గాయంతో సీజన్ ఆరంభంలోనే జట్టుకు దూరమయ్యాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో స్టార్ పేసర్‌ను కేకేఆర్ తీసుకోవచ్చు.మిచెల్ స్టార్క్ స్థానాన్ని భర్తీ చేయగలడని ఆస్ట్రేలియా లెఫ్టార్మ్ పేసర్ స్పెన్సర్ జాన్సన్‌ను రూ. 2.80 కోట్ల భారీ దరకు కేకేఆర్ కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం 4 మ్యాచ్‌లు ఆడి ఒకే ఒక్క వికెట్ తీసాడు. 11.73 ఎకానమితో ధారళంగా పరుగులిచ్చాడు. పేస్ విభాగాన్ని పటిష్టం చేయాలనుకుంటున్న కేకేఆర్.. జాన్సన్‌ను వదిలేసి మరో పేసర్‌ను తీసుకునే ప్రయత్నం చేయవచ్చు.ఐపీఎల్ 2025 సీజన్‌లో కేకేఆర్ తరఫున ఆడిన ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ మొయిన్ అలీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. బ్యాటింగ్‌లో పెద్దగా అవకాశాలు రాణించకపోయినా.. బౌలింగ్‌లో అంతగా ప్రభావం చూపలేకపోయాడు. అంతేకాకుండా ప్లేయింగ్ ఎలెవన్ కాంబినేషన్‌లో అతను సెట్ అయ్యే ఛాన్స్ లేదు. ఇప్పటికే రస్సెల్, సునీల్ నరైన్ వంటి విదేశీ ఆల్‌రౌండర్లు ఉండటంతో మొయిన్ అలీని తుది జట్టులో ఆడించలేని పరిస్థితి నెలకొంది. రూ. 2 కోట్లు పెట్టిన తీసుకున్న మొయిన్ అలీ 6 మ్యాచ్‌లు ఆడి 6 వికెట్లు తీసాడు. మొయిన్ అలీ స్థానంలో భారత యువ ఆటగాడిని కేకేఆర్ ఎంచుకోవచ్చు.

## శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!

ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందే టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అభిమానుల ఆగ్రహానికి గురయ్యాడు. 'శుభ్‌మన్ గిల్.. ఈ ఎక్స్‌ట్రాలే వద్దు! నువ్వేం తోపు కాదు!'అంటూ నెటిజన్లు మండిపడుతున్నారు. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఎంపికైన విషయం తెలిసిందే.ఇంగ్లండ్‌తో జూన్ 20 నుంచి లీడ్స్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ప్రయాణం మొదలవ్వనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్స్ ఫొటో షూట్ నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే ఈ ఫొటో షూట్‌లో.. తన ఎమ్ఆర్ఎఫ్ బ్యాట్‌తో ఫోజిచ్చిన శుభ్‌మన్ గిల్ ఫొటోపై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫొటోలో గిల్ పట్టుకున్న ఎమ్ఆర్ఎఫ్ బ్యాట్‌పై ప్రిన్స్ అనే ట్యాగ్ ఉంది. శుభ్‌మన్ గిల్‌ను ముద్దుగా అభిమానులు ప్రిన్స్ అని పిలుస్తారు. అయితే ఈ ట్యాగ్‌ను బ్యాట్‌పై పెట్టుకోవడాన్ని కొంతమంది నెటిజన్లు వ్యతిరేకిస్తున్నారు.ఇప్పటి వరకు ఏ బ్యాటర్ కూడా ఇలా ట్యాగ్ పెట్టుకోలేదని గుర్తు చేస్తున్నారు. క్రికెట్ దేవుడిగా కొలిచే సచిన్ టెండూల్కర్.. కింగ్ విరాట్ కోహ్లీలు కూడా తమ ఎమ్ఆర్ఎఫ్ బ్యాట్‌పై ఆ ట్యాగ్‌లను పెట్టుకోలేదని కామెంట్ చేస్తున్నారు. దిగ్గజ ఆటగాళ్లే ఇలాంటి వాటికి దూరంగా ఉన్నప్పుడు.. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న శుభ్‌మన్



గిల్‌కు ఈ ఎక్స్‌ట్రాలు అవసరమా? అని ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా వచ్చే పేర్లను ట్యాగ్‌లగా వాడుకోవద్దని, అత్యుత్తమ ప్రదర్శనతో బిరుదులు అందుకోవాలని చురకలంటిస్తున్నారు.కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ సత్తాకు ఇంగ్లండ్ పర్యటన పరీక్షగా నిలవనుంది. విదేశీ గడ్డపై అతని బ్యాటింగ్ రికార్డ్స్ కూడా మెరుగ్గా లేవు. ఇటు బ్యాటింగ్‌తో పాటు అటు కెప్టెన్‌గానూ నిరూపించుకోవాల్సిన బాధ్యత గిల్‌పై ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి అనుభవం కలిగిన బ్యాటర్లు లేకుండా బరిలోకి దిగుతున్న టీమిండియా.. ఇంగ్లండ్ గడ్డపై ఎలా రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన టీమిండియా..ముమ్మరంగా సాధన చేస్తోంది.

## నిప్పులు చెరిగిన బౌలర్లు.. తేలిపోయిన బ్యాటర్లు!

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ)2025 ఫైనల్ ఆసక్తికరంగా ప్రారంభమైంది. క్రికెట్ మక్కా లార్డ్స్ మైదానం వేదికగా సౌతాఫ్రికా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య బుధవారం మొదలైన ఈ మ్యాచ్‌లో పేసర్లు నిప్పులు చెరిగారు. దాంతో తొలి రోజే 14 వికెట్లు పడ్డాయి. సౌతాఫ్రికా స్టార్ పేసర్ కగిసో రబడా(5/51), మార్కో యాన్సెన్(3/49) రఫ్ఫాడించడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 212 పరుగులకే కుప్పకూలింది.బ్యూ వెబ్‌స్టర్(92 బంతుల్లో 11 ఫోర్లతో 72), స్టీవ్ స్మిత్(112 బంతుల్లో 10 ఫోర్లతో 66) హాఫ్ సెంచరీలతో ఆసీస్‌ను ఆదుకున్నారు. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(0), మార్నస్ లబుషేన్(17)తో పాటు కామెరూన్ గ్రీన్(4), ట్రావిస్ హెడ్(11), అలెక్స్ క్యారీ(23), ప్యాట్ కమిన్స్(1), మిచెల్ స్టార్క్(1) నిరాశపరిచారు. పిచ్ నుంచి పేసర్లకు సహకారం లభించడంతో బ్యాటర్లు బెంబేలెత్తిపోయారు.మరోవైపు బౌలర్లు అందించిన సహకారాన్ని సౌతాఫ్రికా బ్యాటర్లు అందిపుచ్చుకోలేకపోయారు. మిచెల్ స్టార్క్(2/10), జోష్ హజెల్ వుడ్(1/10), ప్యాట్ కమిన్స్(1/14) చెలరేగడంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి



సౌతాఫ్రికా 4 వికెట్లు కోల్పోయి 43 పరుగులే చేసింది. ఎయిడెన్ మార్క్‌రమ్(0), ర్యాన్ రికెల్టన్(16), వియాన్ మల్డర్(6), ట్రిస్టన్ స్టబ్స్(2) తీవ్రంగా నిరాశపరిచారు. క్రీజులో కెప్టెన్ టెంబా బవుమా(3 బ్యాటింగ్)తో పాటు డేవిడ్ బెడింగ్‌హమ్(8) ఉన్నారు. రెండో రోజు సౌతాఫ్రికా బ్యాటుతో ఏమేర పోరాడుతుందన్నదానిపైనే మ్యాచ్ గమనం ఆధారపడి ఉంది.ఐదు వికెట్లతో ఆసీస్ పతనాన్ని శాసించిన కగిసో రబడా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టెస్ట్‌ల్లో సౌతాఫ్రికా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో నాలుగో స్థానానికి చేరుకున్నాడు. ఈ క్రమంలో అతను అలన్ ఆంథోని డొనాల్డ్‌ను అధిగమించాడు. డొనాల్డ్ 72 టెస్ట్‌ల్లో 330 వికెట్లు తీయగా.. రబడా 71 టెస్ట్‌ల్లో 333 వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికా తరఫున అత్యధిక టెస్ట్ వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో డేల్ స్టెయిన్(439), షాన్ పొలాక్(421) ఎన్తిని(390) రబడా కంటే ముందున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్ చరిత్రలో ఐదు వికెట్ల ఘనతను అందుకున్న రెండో బౌలర్‌గా రబడా నిలిచాడు. గతంలో న్యూజిలాండ్ పేసర్ కైల్ జేమీసన్ ఈ ఫీట్ సాధించాడు.

## తొక్కిసలాట కేసులో ఊరట.. ఆర్సీబీ ఉద్యోగికి బెయిల్






చిన్నస్వామి తొక్కిసలాటకు సంబంధించిన కేసులో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఉద్యోగికి ఊరట లభించింది. తొక్కిసలాటకు బాధ్యులంటూ పోలీసులు అరెస్ట్ చేసిన ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ హెడ్‌గా పని చేస్తున్న నిఖిల్ సొసాలే కు బెయిర్ వచ్చింది. గురువారం న్యాయస్థానం అతడికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అంతేకాదు దేశం విడిచి పెట్టవెళ్లకుండా పాస్‌పోర్టును అప్పగించాలని ఆదేశించింది.ఆర్సీబీ విజయోత్సవం యాత్ర సందర్భంగా జరిగిన తొక్కిసలటాలో 11 మంది మరణించారు. దాంతో, కర్నాటక ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఈ ఘటనకు బాధ్యులైన ఫ్రాంచైజీ మార్కెటింగ్ హెడ్ సొసాలేతో పాటు ఆ ఈవెంట్‌ను నిర్వహించిన డీఎన్ఏ (ఆఔం) ఎంటర్‌టైన్‌మెంట్ ఉద్యోగులైన కిరణ్ కుమార్(సీనియర్ ఈవెంట్ మేనేజర్), సునీల్ మథ్యూ(బిజినెస్ అఫైర్స్ ఉపాధ్యక్షుడు)లను జూన్ 6 శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు.ఆ రోజు ఉదయం నేర విభాగానికి చెందిన పోలీసులు సొసాలేను విమానాశ్రయంలోనే అదుపులోకి తీసుకున్నారు. అయితే.. అతడి తరఫు న్యాయవాది అరెస్టును ఖండిస్తూ హై కోర్టులో దావా వేశారు.బుధవారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం గురువారం బెయిల్ మంజూరు చేసింది.'ఐపీఎల్ 18వ సీజన్‌లో ఆర్సీబీ విజేతగా నిలవడంతో కర్నాటక ప్రభుత్వం విక్టరీ పరేడ్‌ను నిర్వహించింది. జూన్ 3న చిన్నస్వామి స్టేడియంలో సీఎం సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు బెంగళూరు ఆటగాళ్లను సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు స్టేడియానికి అభిమానులు భారీగా పోటెత్తారు. అసంఖ్యాకంగా వచ్చిన ఫ్యాన్స్‌ను అదుపు చేయడంలో పోలీసులు విఫలం అయ్యారు.35 వేల మంది సామర్థ్యమే ఉన్న స్టేడియంలోకి అభిమానులను పంపడంలో నిర్వాహకులు స్పష్టమైన ప్రణాళికతో లేరు. దాంతో, గేట్ నంబర్ 2, 2ఏ, 6, 7, 15, 17, 18, 20, 21 నంబర్ గేట్ల వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఆర్సీబీ ఫ్రాంచైజీ సోషల్ మీడియలో అందరికి ప్రవేశం ఉచితం అని పోస్ట్ పెట్టడంతోనే అభిమానులు భారీగా స్టేడియానికి వచ్చారు. అందువల్లే తొక్కిసలాట జరిగింది' అని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## డబ్ల్యూటిసి ఫైనల్ అరుదైన ఘటన.. 145 ఏళ్లలో తొలిసారి



లండన్: లార్డ్స్ మైదానం వేదికగా జరుగుతున్న ఐసిసి డబ్ల్యూటిసి ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, సౌతిఫ్రికా హోరాహోరీగా తలపడుతున్నాయి. తొలి ఇన్నింగ్స్‌లోఆస్ట్రేలియాని సఫారీ బౌలర్లు 212 పరుగులకే ఆలౌట్ చేయగా.. తొలి రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా 43 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. అయితే ఈ మ్యాచ్‌లో ఓ అరుదైన ఘటన చోటు చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో ఇరు జట్ల నెంబర్ 1 స్థానంలో బ్యాటింగ్‌కి వచ్చిన ఆటగాళ్లు డకౌట్ అయ్యారు.డబ్ల్యూటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు ఉస్మాన్ ఖ్వాజా 20 బంతులు ఆడి పరుగులు చేయకుండా పెవిలియన్ చేరగా.. సఫారీ బ్యాట్స్‌మెన్ ఎయిడెన్ మార్క్రమ్ 6 బంతులు ఎదురుకొని డకౌట్ అయ్యాడు. 145 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇంగ్లండ్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి. 1880లో మొట్టమొదటి అధికారిక టెస్ట్ మ్యాచ్ ఇంగ్లండ్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌తో కలుపుకొని ఇంగ్లండ్‌లో 561 టెస్ట్ మ్యాచ్‌లు జరగగా.. ఇప్పటివరకూ ఇలాంటి సంఘటన జరగలేదు. ప్రపంచవ్యాప్తంగా ఇలా ఇరు జట్ల నెంబర్ 1 ఆటగాళ్లు తొలి ఇన్నింగ్స్ డకౌట్ అవ్వడం ఇది 10వ సారి. తొలిసారిగా 1977లో ఆస్ట్రేలియా ఇండియా మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో ఇండియా బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్, ఆసీస్ బ్యాట్స్‌మెన్ జాన్ డైసన్ డకౌట్ అయ్యారు.

## దేశం కోసం ఆడటమే గొప్ప గౌరవం : గౌతమ్ గంభీర్


టీం ఇండియా జూన్ 20వ తేదీ నుంచి ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు మ్యాచులు ఆడనుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌లు రిటైర్‌మెంట్ ప్రకటించడంతో సీనియర్లు లేకుండానే ఈ సారి భారత జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతోంది. దీంతో ఈ సిరీస్ భారత్‌కు ఎంతో ప్రతిష్టాత్మకమైంది. ఈ క్రమంలో జట్టులోని ఆటగాళ్లలో ఉత్సహాన్ని పెంచుందుకు కోచ్ గౌతమ్ గంభీర్ అందరిని ఉద్దేశించి ప్రసంగించారు. జట్టు ముందు స్థితిని రెండు కోణాల్లో చూడొచ్చని గంభీర్ అన్నారు.. ఒకటి ముగ్గురు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు లేకుండా బరిలోకి దిగుతున్నామని.. రెండోది దేశానికి ఏదైనా ప్రత్యేకమైంది చేసే అవకాశం ఇదే అని ఆయన పేర్కొన్నారు."ఈ జట్టులో ఆకాంక్ష, అభిరుచి, ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే నిబద్ధత ఉందని భావిస్తున్నాను. మనం త్యాగాలు చేస్తే.. మన కంఫర్ట్ జోన్ నుంచ



బయటకు వచ్చి పోరాడాలి.. ప్రతి సెషన్, ప్రతి గంట, ప్రతి బంతి మనం చిరస్మరణీయంగా మలుచుకోవాలి. ఆ పట్టుదలను ఈ రోజు నుంచే ప్రారంభించండి. దేశం కోసం ఆడటం కంటే గౌరవం మరొకటి లేదు" అని గంభీర్ అన్నారు. దీంతో పాటు జట్టులోకి కొత్త అడుగుపెట్టిన ఆటగాళ్లకు.. తొలిసారి కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన శుభ్‌మాన్ గిల్‌కు ఆయని అభినందనలు తెలిపారు.

# రాశిఫలాలు: ఉద్యోగాల్లో ఏ రాశివారికి ఎలా ఉంటుంది?





2018లో ఉద్యోగాలు ఎలా ఉంటాయి, వృత్తిలో మీరు సాధించే విజయాలు ఏమిటి అనే జాతకాలను ప్రముఖ జ్యోతిష్కుడు అందించారు. మేషం: ఈ రాశివారికి 2018లో కెరీర్ అద్భుతంగా ఉంటుంది. నూతన సంవత్సరాన్ని మీరు మంచి అవకశాలతో ప్రారంభిస్తారు. జనవరి నుంచి ఫిబ్రవరి చివరి వరకు మీకు అత్యంత కీలకైమైన సమయం. సరైన దిశను ఎంచకోవడంలో మీరు విజయం సాధిస్తారు. సంవత్సరం ప్రారంభంలో మొత్తంగా మీ కెరీర్‌ల నూతనత్వాన్ని పొందుతారు. కొత్త అవకాశాలు పొంది ముందుకు సాగుతారు. ఈ పరిణామం ద్వారా మీర ప్రయోజనం పొందగలరు. మే నెల మధ్యలో మీరు మీ ఉన్నతాధికారులతో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. సహనం పాటిస్తే ఉత్తమ ఫలితాలు వస్తాయి. ఆవేశంతో వ్యవహరించకూడదు. అంగాకరుడు తిరోగమన దిశలో ఉంటాడు కాబట్టి ముఖ్యమైన నిర్ణయాలు ఏవీ తీసుకోకూడదు. సహోద్యోగులతో సంయమనంతో వ్యవహరించండి. ఉన్నతాధికారులతో వాగ్వివాదాలకు దిగవద్దు. మీ బాస్‌కు తప్పించుకునే పద్ధతిలో సమాధానాలు చెప్పకూడదు. మీ అధికారి కోణం నుంచి విషయాలను చూడడానికి ప్రయత్నించండి. మీ ఉన్నతాధికారులను, సీనియర్లను మీ దృష్టితోనే చూడకూడదు. వారితో సంభాషించేటప్పుడు మర్యాదగా వ్యవహరించండి. అలా చేస్తే మీ ప్రయోజనాలకు భంగం వాటిల్లదు. "ఈ రాశులకు మోయలేనంత డబ్బును మోసుకొస్తున్న శనిదేవుడు" వృషభం ఈ రాశివారికి 2018లో శనిప్రగతి మార్గంలో పయనించడానికి ఉపకరిస్తుంది. వృత్తిలో మీరు ముందుకే సాగుతారు. అయితే, అభివృద్ధికి శ్రమించాల్సి ఉంటుంది. కొంత మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. వృత్తిలో ప్రగతి ఎదురయ్యే ఆటంకాలను, అవాంతరాలను తొలగించుకోవడానికి సిద్ధపడాలి. మీరు ప్రగతి సాధిస్తారు అయితే ముందుకు సాగడానికి పలు ఆటంకాలను అధిగమించాల్సి ఉంటుంది. మే నెల మధ్య భాగంలో రొటీన్ బిజీలో పడిపోతారు. మీరు అన్ని విధాలా శ్రమించాల్సి ఉంటుంది. ఒత్తిడిని కూడా భరించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే ఫలితం వస్తుంది. ఇప్పుడు పెట్టే శ్రమ మీకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ప్రగతి, ఆనందం మీకు నల్లేరు మీద బండి నడక కాదు. కఠిన శ్రమతో మాత్రమే మీరు ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగులకు ప్రాజెక్టు పనులపై విదేశాలకు వెళ్లే అవకాశం రావచ్చు. అది మీ వృత్తికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆర్థికంగా కూడా మీకు బాగుంటుంది. సంవత్సరం చివరి మూడు నెలల్లో వృత్తి ప్రగతి సాధిస్తారు. దీన్ని బట్టి 2018 మీకు బాగానే ఉండబోతోంది. "మూడు గ్రహాల సంయోగం.. జూన్ లో ఈ రాశులు పట్టిందల్లా బంగారమే" మిథునం ప్రధానమైన రెండు గ్రహాలు కర్మకు సంబంధించి పదో గృహంలో వివిధ దిశల్లో సంచరిస్తున్నాయి. కర్మకు సంబంధించిన బృహస్పతి దాన్ని నిర్దేశిస్తాడు. మిథునం పదో గృహాన్ని నిర్దేశిస్తుంది. దీన్ని బట్టి 2018లో మిథునం బలంగా ఉంటుంది. అందువల్ల వృత్తిలో మీరు ప్రగతి పథంలో పయనించడానికి ఉత్సాహకరమైన అవకాశాలు వస్తాయి. మీకు వచ్చే సదవకాశాలను సద్వినియోగం చేసుకోండి. పని విషయంలో మీరు శుభవార్త వింటారు. మీ బాస్ మీ పట్ల ఉదారంగా వ్యవహరిస్తారు. దాంతో మీరు మరింత ఉత్సాహంతో, సానుకూల దృష్టితో ముందుకు సాగుతారు. అది పని సమర్థతను పెంచుతుంది. మీకు అమితమైన ప్రోత్సాహం లభించి, మీ పనితీరు మెరుగుపడుతుంది. మీరు మీ బాస్‌తో పంచుకునే మంచి విషయాలు పని విషయంలో మీకు మరింత ప్రోత్సహాన్ని ఇస్తుంది. ఉద్యోగులకు పనిలో ముఖ్యమైన లక్ష్యాన్ని అప్పగించే అవకాశం ఉంది. ఈ విషయంలో మే మధ్యభాగం మీకు అత్యంత కీలకమైంది. ఈ సవాల్‌ను అధిగమించడానికి మీ నైపుణ్యాలను, అనుభవాన్ని పెట్టాల్సి ఉంటుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినెవ "శుక్రుడి అనుగ్రహంతో ఈ రాశులకు అద్భుత రాజయోగం" ఖనీలివతీవట ఃఎ 4 కర్కాటకం ఉద్యోగులకు ఈ ఏడాది అంత సులభమైన విషయమేమీ కాదు. రోజువారీ కార్యకలాపాల్లో కూడా ఆటంకాలు ఎదురవుతాయి. ఎప్పటికప్పుడు సవాల్‌గానే తీసుకోవాల్సి ఉంటుంది. ఉద్యోగులకు గడువులోగా పనులు పూర్తి చేయడానికి ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. ఇటువంటి స్థితిలో కనీసం మీకు సహోద్యోగుల సాయమైన ఉండాలి. అందువల్ల సహోద్యోగులతో సామరస్య వాతావరణాన్ని కల్పించకోవాల్సి ఉంటుంది. అర్హత ఉన్నప్పటికీ మీకు పదోన్నతి రాదు. అది మిమ్మల్ని నిరాశకు గురి చేస్తుంది. మీ జన్మ కుండలిలోని గ్రహాలు సహకరిస్తే తప్ప మీరు ముందుకు సాగలేరు. అయితే, అసంతృప్తి మీరు చేసే పనిపై ప్రభావం చూపకుండా జాగ్రత్త పడండి. మీరు ముందుకు సాగుతూ తీవ్రమైన శ్రమ చేస్తూ సాగండి. జీవితంలో ఆటంకాలు, అపజయాలు సర్వసాధారణం. వాటి ప్రభావం పడకుండా జాగ్రత్త పడండి. వాటిని సరైన స్ఫూర్తితో తీసుకోవాలి. తద్వారా మీరు అవాంతరాలను అధిగమించి ముందుకు సాగుతారు. సింహం ఉద్యోగులైనా, ఫ్రీలాన్సర్ అయినా మీరు వృత్తి మీద దృష్టి పెడుతారు. అది మీ అభివృద్ధికి దోహదపడుతుంది. నిరుద్యోగులకు, ఉద్యోగం మారాలని అనుకునేవారికి సదవకాశాలు వస్తాయి. ఆటంకాలు వస్తుంటాయి గానీ సమర్థంగా పనిచేయడం ద్వారా అధిగమిస్తారు. ఉద్యోగంలో సౌకర్యంగా ఉండలేరు. నిర్ణీత గడువులను, లక్ష్యాలను చేరుకోవడానికి ఎక్కువ సమయం పనిచేయాల్సి ఉంటుంది. అయితే దీన్ని సానుకూల దృష్టితో, సరైన స్ఫూర్తితో స్వీకరించాలి. అంగారక గ్రహం తిరోగమనం సవాళ్లు విసురుతుంది. మీ పరిసరాల్లో మార్పు లేకుండా చూసుకోండి. పెద్ద సవాళ్లను ఎదుర్కోవడం ఒక దశలో చాలా కష్టంగా అనిపిస్తుంది. ఈ విషయంలో మీరు జాగ్రత్తగా వ్యవహరించాలి. జాతకం బాగా లేనప్పుడు సహనంతో, విశ్వాసంతో ముందుకు సాగాల్సి ఉంటుంది. కన్య మీరు లక్ష్యాలపై దృష్టి పెట్టి మెరుగైన పనితీరును కనబరచాల్సి ఉంటుంది మారాలని మీరు అనుకుంటే గ్రహాలు సహకరించవు. అందువల్ల ప్రస్తుత లక్ష్యానికే కట్టుబడి ఇతర విషయాలపై దృష్టి పెట్టకండి. ఏప్రిల్ మధ్య భాగం నుంచి అభివృద్ధి కరమైన శక్తులు సమర్థంగా పనిచేయడం ప్రారంభిస్తాయి. మీ ప్రతిభను కనబరచడానికి ఇది సరైన సమయం. అంటే మీ ప్రతిభ వెలికి రావడానికి గ్రహాలు సహకరిస్తాయి. మీ సృజనాత్మకతను బయటపెట్టడానికి సమయం వ్చే వరకు వేచి చూడండి. అసంతృప్తికి గురి కావద్దు. చాలా విషయాల్లో సహనం అవసరం. పరిస్థితులు మారే వరకు వేచి చూడండి. గ్రహాలు మీకు అనుకూలంగా మారగానే మిమ్మల్ని ఎవరూ నిరోధించలేరు. కేవలం కొంత సమయం పడుతుంది. తుల మీరు ఈ సంవత్సరం అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. మీ చేతిలో ఉన్న లక్ష్యాలను సాధించడానికి అది అవసరం. ఈ కొత్త సవాల్‌ను స్వీకరించడానికి మీరు సిద్ధంగా ఉండాలి. మార్చి మధ్య భాగం మీకు అత్యంత కీలకమైంది. సవాళ్లకు మీరు భయపడకూడదు. పని చాలా సంక్లిష్టంగా ఉన్నప్పుడు ఎక్కువ తప్పు చేయకుండా జాగ్రత్త పడండి. ఒక లక్ష్యాన్ని ఒక సమయంలో చేయడానికి ప్రయత్నించండి. అంగారకుడు మిమ్మల్ని తొందరపెడుతాడు. దాని వల్ల తప్పులు చేసే అవకాశం ఉంటుంది. సమయానికి సంబంధించిన పరిమితిని, హద్దులను గుర్తు పెట్టుకోండి. అదే సమయంలో మీ పనికి సంబంధించిన అవసరాల విషయంలో రాజీ పడకూడదు. గడువులోగా పనిచేయడమే కాకుండా మీరు చేసే పనిలో తప్పులు దొర్లకుండా చూసుకోవాలి. వృశ్చికం మంచి ఉద్యోగం కోసం, మంచి వేతనం కోసం ప్రయత్నిస్తారు. సవాళ్ల ద్వారా మాత్రమే అవకాశాలు లభిస్తాయి. ఈ సవాళ్లను స్వీకరించడానికి సిద్ధంగా ఉండండి. మార్చి మధ్య భాగంలో పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. పనులను పూర్తి చేయడానికి తొందర పడుతారు. మీ బాస్ మిమ్మల్ని ముందుకు తోస్తూ మీ సమర్థత పెరగడానికి ఉపయోగపడుతాడు. దాన్ని ఒత్తిడిగా భావించకండి. లో ప్రొఫైల్ అవసరం. మీ బాస్‌తో వాగ్వాదానికి దిగకూడదు. మీరిచ్చే సమాధానాలు కుప్తంగా ఉండాలి. తప్పించుకునే పద్ధతిలో మాట్లాడకూడదు. ప్రశాంతంగా ఉండాలంటే వాటిని మనసుల్లో పెట్టుకోవడం మంచిది. సమతుల్యత పాటించడం కూడా ముఖ్యం. ధనుస్సు మీకు సదవకాశాలు లభిస్తాయి. వృత్తిపరంగా బాగుంటుంది. పని స్థలంలో మీరు సౌకర్యవంతంగా ఉంటారు. మీకు ఓముఖ్యమైన లక్ష్యాన్ని ఇచ్చే అవకాశం ఉంది. దాన్ని మీరు అత్యంత సామర్థ్యంతో నెరవేర్చాల్సి ఉంటుంది. ఫలితం సాధించడానికి మీ శక్తియుక్తులన్నింటినీ పెట్టాల్సి ఉంటుంది. ఆ లక్ష్యం మీ వృత్తిలో ఓ మలుపు అవుతుంది. వృత్తిలో పురోగమించడానికి అది ఎంతో ఉపయోగపడుతుంది. మీకు వృత్తిపరంగా అభివృద్ధి, విజయాన్ని తెచ్చి పెడుతుంది. ఉద్యోగంలో మీరు పదొన్నతి పొందే అవకాశం ఉంది. దాన్ని మీరు మంచి స్ఫూర్తితో స్వీకరించాలి. మీకు అది ఎంతో సంతృప్తిని ప్రసాదిస్తుంది. ఆనందాన్నిస్తుంది. ఈ మధ్యలో మీకు ఓ సవాల్ ఎదురవుతుంది. అయితే, అది పెద్దగా ఇబ్బంది పెట్టదు. మకరం మీరు పనిచేసే సంస్థలో తీరిక లేకుండా ఉంటారు. గడువులను, లక్ష్యాలను చేరుకోవడానికి ఉద్యోగులు ఎక్కువ గంటలు పనిచేయాల్సి ఉంటుంది. ప్రగతిశక్తులు మీకు సంవత్సరమంతా సాయపడుతాయి. సెప్టెంబర్ నుంచి వృత్తిదారులకు, ఉద్యోగులకు కలిసి వస్తుంది. మీకు ముఖ్యమైన, సంక్లిష్టమైన పనిని అప్పగించే అవకాశం ఉంది. ఇది మీకు మంచి అవకాశం. మీ నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుంది. పనిని పూర్తి చేయడానికి మీ శక్తినంతా ఉపయోగించండి. ఇది మీకే కాకుండా మీ చుట్టూ ఉన్నవారికి కడా ఆనందాన్ని ఇస్తుంది. మీ పనికి మీ ఉన్నతాధికారులు కూడా సంతోషిస్తారు. ఆ లక్ష్యాన్ని మిమ్మల్ని పరీక్షించడానికే ఇస్తారు. ఆ సంక్లిష్టమైన పనిని మీరు పూర్తి చేస్తే మీలో విశ్వాసం పెరగడమే కాకుండా ఇతరుల మెప్పు కూడా పొందుతారు. కుంభం పని స్థలాల్లో సౌకర్యంగా ఉంటారు. ఉద్యోగుల అవకాశాలు మెరుగవుతాయి. మీకు మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. పని సంతృప్తి లభిస్తుంది. జూన్‌లో మంచి ఉద్యోగవకాశాలు, మంచి వేతనంతో లభించే అవకాశం ఉంది. ఉద్యోగం మారాలనుకునేవారికి కూడా మంచి అవకాశాలు లభిస్తాయి. ఆ సమయంలో మీకు అన్నీ శుభాలే కలుగుతాయి. అటువంటి కోరిక ఉంటే మీరు ముందుకు సాగవచ్చు. ఆగస్టు నుంచి మీకు విశాలమైన వేదికలు లభిస్తాయి. మీ ప్రతిభను ప్రదర్శించుకోవడానికి మంచి అవకాశాలు లభిస్తాయి. కష్టతరమైన లక్ష్యాలను కూడా సాధిస్తారు. మీనం ప్రస్తుతం ఉన్న ఉద్యోగంలో భద్రతగా ఉంటారు. మార్చి మధ్య వరకు ఉద్యోగులకు అంత మంచి కాలం కాదు. మార్చి మధ్య కాలం నుంచి తీరిక ఉండదు. ఉద్యోగులు కొన్ని కష్టతరమైన లక్ష్యాలు సాధించాల్సి ఉంటుంది. ఫలితం సాధించడానికి నైపుణ్యాలను మెరుగు పరుచుకుని, మీ అనుభవాన్నంతా పెట్టాల్సి ఉంటుంది. అది అవకాశంగా కనిపించినప్పటికీ కొన్ని సమయాల్లో అది కష్టతరంగా అనిపిస్తుంది. అది తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తుంది. పనులను పూర్తి చేయడానికి రు తొందరపడాల్సి వస్తుంది. కాలంతో పాటు పరుగెత్తాల్సి ఉంటుంది. మీరు పరిస్థితిని సరైన పద్ధతిలో మీకు అనుకూలంగా మలుచుకోవాల్సి ఉంటుంది.


# "గ్రీన్ టీ" తో సైడ్? ఎఫెక్ట్స్..!? వీరు దూరంగా ఉంటేనే మంచిది..!!

గ్రీన్ టీ. ఇది ఆరోగ్య కరమైనది అందరూ భావిస్తారు. రెగ్యులర్ గా తీసుకునే వారు ఉన్నారు. గ్రీన్ టీ తో మంచి ఎంత ఉందో.. కొందరికి అంత సమస్యలు ఖాయమని తాజా పరిశోధనల ద్వారా వెల్లడి అవుతోంది. అధికంగా తీసుకోవటం నష్టం చేస్తుందని గుర్తించారు. అందులో మందులు తీసుకునే వారు.. కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారు ఈ గ్రీన్ టీని పరిమితంగా తీసుకోవటం మంచింది. మితంగా తీసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తూ మెలబాలిజం మెరుగు చేస్తుంది. అయితే, అధికంగా తీసుకుంటే మాత్రం ప్రతికూల ప్రభావాలు తప్పవు. గ్రీన్ టీ లో ఔషధ గుణాలు ఉన్నాయనే నమ్మకం ఉంది. అనేక మంది గ్రీన్ టీని ఎక్కువగా వినియో గిస్తూ ఉంటారు. అయితే, ఎక్కువగా గ్రీన్ టీ తీసుకోవటం ద్వారా నిద్రలేమి.. తల నొప్పుల సమస్య లు వస్తాయని చెబుతున్నారు. పరిమితంగా తీసుకున్న వారిలో సమస్యలను తక్కువగా గుర్తించిన ట్లు వెల్లడించారు. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకునే వారికి సమస్యలు దూరంగా ఉంటా యని పరిశోధకులు వెల్లడించారు. అధిక మోతాదులో తీసుకున్నప్పుడు కాలేయానికి నష్టం కలిగే అవకాశం ఉందని పలు పరిశోధనలో తేలింది. ఇందులో ఉండే కాటెచిన్స్ హెపాటోటాక్సిసిటీకి కారణమవుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పేర్కొంది.' దీని కారణంగా కాలేయ సమస్యలు ఉన్నవారు గ్రీన్ టీ పరిమితంగా తీసుకోవాలని.. వైద్యుల సలహా మేరకే నడుచుకోవటం మంచింది. గ్రీన్ టీలో ఉండే టానిన్లు శరీరంలో యాసిడ్ స్థాయిలను పెంచ టంతో వికారం, మలబద్ధకం, కడుపులో అసౌకర్యం, రక్తపోటు పెరగడం లాంటి సమస్యలు రావొచ్చని నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ అధ్యయన నివేదికలో వెల్లడైంది. గ్రీన్ టీ అనేది ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తుందని, దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఐరన్ లోపం రావడంతో పాటు అనీమియాకు దారితీస్తుందని పేర్కొంది. బోలు ఎముకల వ్యాధి ఉన్నవారు గ్రీన్ టీకి దూరంగా ఉండే మంచిదని సూచిస్తున్నారు. గర్భవతులు గ్రీన్ టీ తాగే ముందు సంబంధిత డాక్టర్లును సంప్రదించడం మంచిదని పేర్కొన్నారు.



# డయాబెటిస్ ఉన్న వారికి కిడ్నీలు పాడయ్యే ప్రమాదం ఎందుకు వస్తుంది?


ఈ మధ్యకాలంలో కిడ్నీలు ఫెయిల్ అవుతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం డయాబెటిస్. డయాబెటిస్ కారణంగా మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంది. షుగర్ వ్యాధిగ్రస్తుల్లో మూత్రపిండాల సమస్యలు అధికంగా కనిపిస్తున్నాయి. డయాబెటిస్ బాధితులు మూత్రపిండాల సమస్యల విషయంలో జాగ్రత్తగా లేకుంటే ఇబ్బంది పడాల్సి వస్తుంది. కిడ్నీలు మన శరీరంలో చేసే పని ఇదే కిడ్నీలు మన శరీరంలోని వ్యర్థాలను, టాక్సిన్లను ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటకు పంపుతాయి. అంతేకాకుండా రక్తపోటును నియంత్రిస్తాయి. కొన్నిసార్లు శరీరానికి అవసరమైన హార్మోన్లను కూడా ఉత్పత్తి చేస్తాయి. మూత్రపిండాలు చెడిపోయినప్పుడు ఈ ప్రక్రియ సక్రమంగా జరగదు. ఫలితంగా డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. మధుమేహంతో కిడ్నీ సమస్యలకు లింక్ మధుమేహం బారిన పడిన వారిలో ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాదు. ఇన్సులిన్ రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను నియంత్రిస్తుంది. మధుమేహం ఉన్నవారిలో ఇన్సులిన్ తగినంతగా ఉత్పత్తి కాకపోవడం వల్ల షుగర్ లెవెల్స్ విపరీతంగా పెరిగిపోతాయి. ఇది శరీరంలోని చిన్న రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల వివిధ అవయవాలు సరిగ్గా పనిచేయవు. ఇది కిడ్నీలపై ప్రభావం చూపి, టాక్సిన్లను బయటకు పంపే ప్రక్రియను తగ్గిస్తుంది. దీనివల్ల నరాలు దెబ్బతింటాయి. కిడ్నీలు దెబ్బతినకుండా ఇలా చెయ్యండి ఒక్కోసారి మూత్రం రావటం కూడా కష్టమవుతుంది. మూత్రాన్ని ఖాళీ చేయకపోవడం వల్ల మూత్రపిండాలపై ఒత్తిడి పెరిగి యూరినరీ ఇన్ఫెక్షన్లకు దారితీస్తుంది.




కనుక కిడ్నీల ఆరోగ్యం కోసం డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మధుమేహం కారణంగా కిడ్నీలు దెబ్బతినకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రక్తంలోని షుగర్ లెవెల్స్‌ను ఎప్పుడూ అదుపులో ఉంచుకోవాలి. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ సోకితే వెంటనే వైద్యుడిని సంప్రదించి వారి సలహాలు పాటించాలి. ఇలా చేస్తే కిడ్నీ సమస్యల నుండి రిలీఫ్ అధిక రక్తపోటు సమస్య రాకుండా జాగ్రత్త పడాలి. ధూమపానం చేయకుండా దూరంగా ఉండాలి. స్మోకింగ్ చేయడం మానుకోవడం మంచిది. పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడకూడదు. మధుమేహం నియంత్రణలో ఉంచుకోవడం ద్వారా, ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా కిడ్నీ సంబంధిత సమస్యలను నివారించవచ్చు.

# ఈ రాశులకు మోయలేనంత డబ్బును మోసుకొస్తున్న శనిదేవుడు

నవగ్రహాల్లో కీలకమైన శనిదేవుడు న్యాయానికి ప్రతీక. నీతి, నిజాయితీగా ఉండేవారికి ఆయన ఎక్కువ ప్రాధాన్యతనిస్తాడు. ప్రతి రాశిలో సంచారం చేయడానికి రెండున్నర సంవత్సరాల సమయం తీసుకుంటాడు. అత్యంత నెమ్మదిగా కలిగే గ్రహం శని అని పేరు. అందుకే వ్యక్తి జాతకంలో శని ప్రభావం చాలా నెమ్మదిగా కదులుతుంటుంది. శని తర్వాత రాహువు, కేతువు నెమ్మదిగా కదులుతారు. వారు రాశిని మార్చడానికి 18 నెలల సమయం తీసుకుంటారు. ఏప్రిల్ 28వ తేదీన శని గ్రహ సంచారంలో అనేక మార్పులు సంభవించాయి. అలాగే ఈ నెల ఏడో తేదీన ఉత్తరాభాద్ర నక్షత్రంలోకి ప్రవేశించింది. ఈ పరిణామాలన్నీ కలిపి కొన్ని రాశులకు అదృష్టాన్ని మోసుకొచ్చాయి. ఏయే రాశులకు ఎలా కలిసివస్తోందనే విషయాన్ని, వివరాలను తెలుసుకుందాం. మే" కర్కాటక రాశి ఆర్థిక పరిస్థితులు చాలావరకు మెరుగుపడతాయి. ఉద్యోగస్థులకు వేతనం పెరగడంతోపాటు పదోన్నతి ఉంది. అన్ని పనుల్లోను ఈ రాశివారు అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారు. వ్యాపారస్తులకు మంచి లాభాలున్నాయి. కొత్తగా కారుతోపాటు ఇంటిని కూడా కొనుగోలు చేస్తారు. ఆస్తులు కలిసివస్తాయి. ఎప్పటినుంచో ఉన్న సొంతింటి కలను ఈ సమయంలోనే నెరవేర్చుకుంటారు. తులా రాశి కొత్తగా ప్రాజెక్టులు ప్రారంభించడంవల్ల భారీ మొత్తంలో లాభాలను ఆర్జించడంతోపాటు కొత్త ప్రాజెక్టుల్లో కూడా పెట్టుబడి పెడతారు. ఆర్థిక పరిస్థితులన్నీ అనుకూలిస్తాయి. అందరూ సంతోషంగా ఉంటారు. జీవితంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. డబ్బుకు సంబంధించి ఇబ్బంది లేకుండా జీవితం గడుస్తుంది. ఈ రాశివారు దుబారా ఖర్చులను నియంత్రించుకోవాలి. మకర రాశి డబ్బుకు సంబంధించిన సమస్యలు వెంటాడుతున్నాయి.




# ఘాజి దర్శకుడితో గోపిచంద్.. గోపీచంద్ నెవ్వర్ బిఫోర్ గ్లింప్స్!




టాలీవుడ్ మ్యాచో స్టార్ గోపీచంద్ ఇప్పుడు మరో ప్రతిష్టాత్మక చిత్రంతో అలరించేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఐబీ 7, ఘాజీ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాసా చిట్టూరి పవన్ కుమార్ సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలు జరగ్గా.. ఇప్పుడు మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇండియన్ హిస్టరీలో కీలకమైన, మరచిపోలేని సంఘటనలతో రూపొందిస్తున్న ఆ సినిమాలో గోపీచంద్ నెవ్వర్ బిఫోర్ లుక్ లో కనిపించనున్నట్టు మేకర్స్ ఇప్పటికే అనౌన్స్ చేసి అంచనాలు పెంచారు. 7వ శతాబ్దం నాటి సంఘటనల ఆధారంగా సినిమా తెరకెక్కుతుండగా.. మేకర్స్ తాజాగా క్రేజీ అప్డేట్ ఇచ్చారు. నేడు గోపీచంద్ బర్త్ డే సందర్భంగా విషెస్ చెబుతూ స్పెషల్ పోస్టర్ తో పాటు గ్లింప్స్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఆ రెండూ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మంచి రెస్పాన్స్ అందుకుని సినిమాపై భారీ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. పోస్టర్ ను గోపీచంద్ వేరే లెవెల్ లో ఉన్నారు. గోపీచంద్ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, నుదుటన సింధూరం, చేతిలో కత్తి, దీర్ఘంగా చూస్తున్న కళ్లతో యోధుడుగా కనిపించారు. యుద్ధభూమి బ్యాక్ గ్రౌండ్ తో ఉన్న పోస్టర్.. పవర్ ఫుల్ గా ఉంటూ అబ్బురపరుస్తుంది. నెటిజన్లు, సినీ ప్రియులు.. పోస్టర్ అదుర్స్ అని చెబుతున్నా రు.మరోవై ు, గ్లింప్స్ అయితే ఓ రేంజ్ లో ఉ ందని అంటున్నారు. మంచు కొండల సీన్ కూల్ గా స్టార్ట్ అవుతుంది. అప్పుడే గూడారం నుంచి యోధుడుగా గోపీచంద్ బయటకు వస్తారు. తన గుర్రంతో ఆత్మీయంగా గడుపుతారు. బ్యాక్ గ్రౌండ్ లో వస్తున్న ధీర సాంగ్.. అదిరిపోయింది. విజువల్స్ చాలా రిచ్ గా ఉండి బాగున్నాయి. మొత్తానికి సినిమాలో గోపీచంద్ ఎప్పుడూ చూడని పాత్రలో కనిపిస్తారని మరోసారి క్లారిటీ వచ్చేసింది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ కాశ్మీర్ లో ఏప్రిల్ లో కంప్లీట్ చేశారు మేకర్స్. కొత్త షెడ్యూల్ ను హైదరాబాద్ లో స్టార్ట్ చేశారు. భారీ సెట్ లో ఇప్పుడు చిత్రీకరణ జరుగుతోంది. క్యాస్టింగ్ తో పాటు సాంకేతిక సిబ్బంది గురించి మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

# 10ఏళ్ల గ్యాప్ గురించి జెనీలియా ఆందోళన!

కెరీర్ పీక్స్ లో ఉండగానే బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్‌ని పెళ్లాడింది జెనీలియా. బలమైన రాజకీయ నేపథ్యం పైగా మాజీ ముఖ్యమంత్రి కొడుకు అయిన రితేష్ ని పెళ్లాడటంతో అప్పట్లో జెనీలియా పేరు ప్రధానంగా మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది. ఈ జంట ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వారి అన్యోన్య దాంపత్యం ప్రధానంగా చర్చనీయాంశమైంది. అయితే రితేష్‌ను వివాహం చేసుకున్న తర్వాత 2012లో జెనీలియా నటన నుండి విరామం తీసుకుంది. చివరికి మరాఠీ చిత్రం 'వేద్'తో తిరిగి నటనలోకి రీఎంట్రీ ఇచ్చింది. 2022లో విడుదలైన ఈ చిత్రానికి రితేష్ స్వయంగా దర్శకత్వం వహించగా మరాఠాలో విజయవంతమైంది. అయితే జెనీలియా నెమ్మదిగా సినిమాలు చేస్తోంది. సల్మాన్ - జై హో, జాన్ అబ్రహాం- ఫోర్స్ 2 వంటి చిత్రాలలో అతిధి పాత్రలలోను జెనీలియా కనిపించింది. పెళ్లి చేసుకుని పదేళ్ల గ్యాప్ తర్వాత సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వడంపై జెనీలియా తాజా ఇంటర్వ్యూలో వెల్లడించింది. నేను పరిశ్రమ నుంచి వచ్చిన వ్యక్తిని కాబట్టి నాకు అంతగా ఆందోళన లేదు. అదే బయటి వ్యక్తి అయితే ఈ గ్యాప్ వచ్చినందుకు చాలా ఆందోళన చెందుతారు. నేను- నా భర్త వారి కంటే బాగా ఈ పరిస్థితిని అర్థం చేసుకోగలమని అనుకుంటున్నాను. అయినా నేను 10 ఏళ్లు విరామం తీసుకోవాలని అనుకున్నాను. అలా చేయడమే నాకు కరెక్ట్ అనిపించింది. అప్పుడు నాకు ఉన్న ఆప్షన్ అదొక్కటే. నేను అనుకున్నదే చేసాను. షూటింగులు చేయడం అంటే రేయింబవళ్లు కొన్ని షెడ్యూల్స్ ఉంటాయి. రాత్రి పూట షూట్ లతో కొన్ని సమస్యలు ఉన్నాయి. అందుకే ఈ గ్యాప్ తీసుకున్నాను. సరైన సమయంలో రీఎంట్రీ ఇచ్చి ఇప్పుడు ఆనందకరమైన స్థానంలో ఉన్నాను అని జెనీలియా వివరణ ఇచ్చింది.



రితేష్-జెనీలియా ఇద్దరు అందమైన పిల్లలకు పేరెంట్. పిల్లల కోసం జెనీలియా తన కెరీర్ ని కొంత త్యాగం చేసింది. పరిస్థితుల వల్ల కొంత గ్యాప్ లు వచ్చినా జెనీలియా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం అమీర్ ఖాన్ తో కలిసి 'సీతారే జమీన్ పర్'తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. స్పానిష్ చిత్రం 'కాంపియోన్స్'కి అధికారిక హిందీ రీమేక్ ఇది. ఒక టోర్నమెంట్ కోసం మానసిక వికలాంగురైన కొందరు పిల్లల టీమ్‌కు శిక్షణ ఇవ్వవలసి వచ్చే పరిస్థితిలో బాస్కెట్‌బాల్ కోచ్ (అమీర్) కథేమిటన్నది తెరపై చూడాలి. అతడి భార్యగా జెనీలియా నటించింది. ఈ చిత్రం అమీర్ ఖాన్ నటించిన 2007 డ్రామా చిత్రం 'తారే జమీన్ పర్'కి సీక్వెల్. జెనీలియా బొమ్మరిల్లు హాసినిగా ఎప్పటికీ తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచి ఉన్న సంగతి తెలిసిందే. బొమ్మరిల్లు, బోయ్స్, హ్యాపీ సహా పలు విజయవంతమైన చిత్రాల్లో జెనీలియా నటించింది.




# టాలీవుడ్ వదల్లేకపోతున్న బేబమ్మ..?

ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి తెలుగులో చివరగా శర్వానంద్ తో మనమే సినిమా చేసింది. ఆ సినిమా కూడా అమ్మడిని హిట్ ట్రాక్ లోకి తెస్తుందని ఆశించగా అది మిస్ ఫైర్ అయ్యింది. సినిమా ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఐతే తెలుగులో ఉప్పెనతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న కృతి శెట్టి ఇక్కడ టాప్ హీరోయిన్ గా కొన్నాళు కెరీర్ సాగిస్తుందని అనుకున్నారు. ఉప్పెన, శ్యాం సింగ రాయ్, బంగార్రాజు ఈ 3 సినిమాలతో సక్సెస్ అందుకున్న కృతి ఆ తర్వాత హిట్ అన్న మాటకి దూరమైంది.వరుస సినిమాలు చేసినా అమ్మడికి ఏమాత్రం లక్ కలిసి రాలేదు. తెలుగులో ఇక కుదరదని ఫిక్సై తమిళ్ లో ప్రయత్నాలు మొదలు పెట్టింది కృతి శెట్టి అక్కడ తను చేస్తున్న రెండు సినిమాలు రిలీజ్ కు రెడీ అవుతున్నాయి. ఇక మలయాళంలో కూడా కృతి శెట్టి ఏ.ఆర్.ఎం చేసినా అది అక్కడ పర్వాలేదు అనిపించుకుంది కానీ మిగతా భాషల్లో సరిగా ఆడలేదు. సినిమాలు లేక అమ్మడు ఈమధ్య ఎక్కువగా ఫోటో షూట్స్ మీద పడింది. మొదట్లో గ్లామర్ షో విషయంలో కాస్త మొహమాట పడిన బేబమ్మ ఇప్పుడు స్లీవ్ లెస్ ఫోజులతో కిక్ ఎక్కిస్తుంది. తెలుగులో ఆఫర్లు రాకపోయినా సరే కృతి శెట్టి తెలుగు పరిశ్రమ మీద ఆశలు వదులు కోవట్లేదు. ఇప్పటికీ ఇక్కడ ఎలాంటి చిన్న ఛాన్స్ అయినా రాకపోతుందా అన్నట్టుగా ఎదురుచూస్తుంది. ఉప్పెనతో యూత్ ఆడియన్స్ లో ఒక క్రేజ్ ఏర్పరచుకున్న కృతి శెట్టి తను తర్వాత చేసిన సినిమాల్లో ఒకే తరహా పాత్రలు చేయడం వల్ల ఆమె వెనకబడింది. ఐతే కృతి శెట్టి తిరిగి ఫాం లోకి రావాలంటే మరో ఉప్పెన లాంటి సినిమా పడాలి. అలాంటి సినిమా కోసమే అమ్మడు ఎదురుచూస్తుంది. ఆ రేంజ్ హిట్ సినిమా ఒకటి పడితే మాత్రం మళ్లీ కృతి శెట్టి కెరీర్ గాడిన పడే అవకాశం ఉంటుంది. మరి అలాంటి హిట్ ఇచ్చే దర్శకుడు ఎవరన్నది తెలియాల్సి ఉంది. కృతి శెట్టి తమిళ్ లో చేస్తున్న జినీ, ఎల్.ఐ.కె సినిమాలు సక్సెస్ అయితే మాత్రం అమ్మడు అక్కడ కాస్త బిజీ అయ్యే ఛాన్స్ ఉంటుంది. బేబమ్మని మళ్లీ తిరిగి ఫాంలో చూడాలని ఆమె ఫ్యాన్స్ కోరుతున్నా అలాంటి సినిమా ఒకటి పడితే కానీ అది సాధ్యపడదని తెలుస్తుంది.



# శ్రీనిధి ఖాతాలో మరో లక్కీ ఛాన్స్..?



తనకు కథ నచ్చి సినిమాలో తన పాత్ర నచ్చితే కానీ ప్రాజెక్ట్ ఓకే చేయని హీరోయిన్స్ చాలామంది ఉంటారు. అలాంటి సెలెక్టెడ్ సినిమాలు చేసే వారి లిస్ట్ లో కచ్చితంగా కె.జి.ఎఫ్ భామ శ్రీనిధి శెట్టి పేరు ఉంటుంది. యష్, ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన కె.జి.ఎఫ్ రెండు భాగాలతో పాన్ ఇండియా క్రేజ్ సంపాదించిన శ్రీనిధి శెట్టి ఆ సినిమా తర్వాత మాత్రం ఆ రేంజ్ దూకుడు చూపించలేదు. కె.జి.ఎఫ్ తర్వాత చియాన్ విక్రమ్ తో కలిసి కోబ్రా సినిమా చేసిన శ్రీనిధి అది ఫ్లాప్ అవ్వడంతో డీలా పడింది.ఇక తెలుగులో సిద్ధు జొన్నలగడ్డతో తెలుసు కదా సైన్ చేశాక నాని హిట్ 3 ఆఫర్ రావడం అందులో నటించి ఆ సినిమా రిలీజై సూపర్ హిట్ అవ్వడం తెలిసిందే. నాని, శ్రీనిధి హిట్ 3 లో సూపర్ హిట్ జోడీ అనిపించుకున్నారు. ఐతే హిట్ 3 తర్వాత తెలుగులో తెలుసు కదా సినిమాతో వస్తుంది శ్రీనిధి శెట్టి. ఈ సినిమా అక్టోబర్ 17న రిలీజ్ అవుతుంది. సిద్ధు తో శ్రీనిధి మాత్రమే కాదు ఈ సినిమాలో రాశి ఖన్నా కూడా జత కడుతుంది. ఇదిలా ఉంటే శ్రీనిధి శెట్టికి లేటెస్ట్ గా ఒక పాన్ ఇండియా సినిమా ఆఫర్ వచ్చినట్టు తెలుస్తుంది. స్టార్ హీరో స్టార్ డైరెక్టర్ కలిసి చేయబోతున్న ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ లో శ్రీనిధి హీరోయిన్ గా పర్ఫెక్ట్ అని భావిస్తున్నారట. ఆఫర్ రాగానే అమ్మడు ఏమాత్రం ఆలోచించకుండా ఓకే అనేసిందని తెలుస్తుంది. శ్రీనిధి చేయబోతున్న ఆ పాన్ ఇండియా సినిమా ఏంటన్నది త్వరలో తెలుస్తుంది. ఐతే తెలుగు ఎంట్రీ కోసం కాస్త టైం తీసుకున్న శ్రీనిధి శెట్టి ఇక్కడ ఆడియన్స్ చూపిస్తున్న ప్రేమకు ఫిదా అయ్యిందని తెలుస్తుంది. అందుకే తెలుగులో ఛాన్స్ వస్తే మాత్రం చేసేందుకే ప్రయత్నించేలా చూస్తుందట. ఇదివరకు తెలుగు ఆఫర్స్ వచ్చినా అంతగా ఆసక్తి చూపించని శ్రీనిధి శెట్టి హిట్ 3 టైం లో తెలుగు ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ప్రేమను చూసి ఇక్కడ సినిమాలు కొనసాగించాలని ఫిక్స్ అయ్యింది. మరి శ్రీనిధి టాలీవుడ్ కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి. కన్నడలో కూడా శ్రీనిధి ఇక మీదట వరుస సినిమాలు చేయాలని అనుకుంటుందట. కె.జి.ఎఫ్ తర్వాత సొంత భాషలో ఆఫర్లు లేక ఇబ్బంది పడిన శ్రీనిధి ఇక మీదట అన్ని భాషల్లో సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యిందట.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**